ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -276 పేజీలు - 08 వెల - 04/- మంగళవారం 12 ఆగస్టు 2025


## సిఎం రేవంత్‌తో పిసిసి చీఫ్ బేటీ

బిసి రిజర్వేషన్లు, తాజా రాజకీయాలపై చర్చ



2లో.

# జిల్లాల పేర్లు..? సరిహద్దుల మార్పు



త్వరలోనే మంత్రుల కమిటీ చర్చ

అభ్యంతరాలు మంత్రుల కమిటీ స్వీకరణ

రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి

**అమరావతి,ఆగస్టు 11ఆంధ్ర ప్రగతి:** ఏపీ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకునేందుకు.. సిద్ధం అయ్యింది. ఈ మేరకు రాష్ట్రంలో జిల్లాల పేర్ల మార్పు.. సరిహద్దుల మార్పులపై కసరత్తు చేస్తుంది. ఈనెల 13వ తేదీన మంత్రుల కమిటీ భేటి కానుంది. తాజాగా ఇటీవల జరిగిన కేబినెట్ భేటీలో జిల్లాల పునర్విభజనకు సంబంధించిన అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తావించడం, నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని కేబినెట్ సబ్ కమిటీని ఆదేశించారు. మిగతాది 2లో...




## కీలక ఆధారాలతో రెండో ఛార్జ్ షీట్

ముగ్గురు నిందితుల పాత్రపై ఆధారాలను పొందుపరిచిన సిట్

ధనుంజయ్ రెడ్డి అడుగడుగునా జోక్యం చేసుకున్నారని వెల్లడి

గత జులై 19న తొలి ఛార్జ్ షీట్ దాఖలు చేసిన సిట్



2లో.

# లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్..

మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష

ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్‌ను త్వరితగతిన ఏర్పాటు చేయాలని ఆదేశం


కుప్పం, అమరావతి సహా నాలుగు కొత్త విమానాశ్రయాల పనులు ప్రారంభించాలని సూచన

పోర్టులను రాష్ట్రానికి ఆర్థిక వనరులుగా మార్చడమే లక్ష్యమని స్పష్టీకరణ

మత్స్యకారులకు ఇబ్బంది లేకుండా హార్బర్ల అప్‌గ్రేడ్‌పై దృష్టి పెట్టాలని దిశానిర్దేశం



**అమరావతి,ఆగస్టు 11ఆంధ్ర ప్రగతి::** సరుకు రవాణాను ఒకే గొడుగు కిందకు తేవాలని సిఎం చంద్రబాబు నిర్ణయించారు. దీంతో ఆర్థికకార్యకలాపాలు పెరుగతాయని భావిస్తున్నారు. ఏపీతో పాటు- పొరుగు రాష్ట్రాల సరకు రవాణాను నిర్వహించేందుకు లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఓడరేవులు, విమానాశ్రయాలు, రహదారులు, రైలు, అంతర్గత జల రవాణా మార్గాల ద్వారా చేపట్టే సరకు రవాణాను ఈ కార్పొరేషన్ ద్వారానే నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. దీంతో కొత్తగా మరిన్ని ప్రాంతాలు అభివృద్ధి చెంది, ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయని అభిప్రాయ పడ్డారు. రాష్ట్రంలోని ఎయిర్‌పోర్టులు, పోర్టుల అభివృద్ధి, మారి-టైం పాలసీలో తీసుకురావాల్సిన మార్పులు తదితర అంశాలపై చంద్రబాబు చర్చించారు. పరిశ్రమలు, మౌలిక సదుపాయాలపై సచివాలయంలో సీఎం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో 20 పోర్టులు, మరిన్ని ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు- సీఎం తెలిపారు. ప్రతి పోర్టు, ఎయిర్ పోర్టుల సమీప ప్రాంతాలను మిగతాది 2లో...



# లోక్‌సభలో నాలుగు కీలక బిల్లులకు ఆమోదం

ఐటి, స్పోర్ట్స్ బిల్లులకు సభ మద్దతు



**న్యూఢిల్లీ,ఆగస్టు 11ఆంధ్ర ప్రగతి::** విపక్షాల నుంచి సర్‌పై నిరసనలు గందరగోళం నడుమనే లోక్‌సభలో సోమవారం మొత్తం నాలుగు కీలకమైన బిల్లులు ఆమోదం పొందాయి. రెండు ఆదాయపు పన్ను పన్నుల వసూళ్లకు సంబంధించినవి, మరో రెండు క్రీడావిధానాల సంస్కరణల పరిధిలోకి వచ్చేవి. పన్నుల విధింపు సంబంధిత ఇన్‌కం టాక్స్ (నెంబరు 2) ,పన్నుల విధింపునకు సంబంధించిన టాక్సేషన్ లాస్ (సవరణ) బిల్లు ఇప్పుడు సభామోదం దక్కించుకున్నాయి. సోమవారం ఉదయం సభ ఆరంభం కాగానే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ రెండు బిల్లులను సభలో ప్రవేశపెట్టారు. మిగతాది 2లో...

# 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తతం

- ఎంపిల ర్యాలీకి పోలీసుల అనుమతి నిరాకరణ
- ర్యాలీని అడ్డుకుని బస్సుల్లో తరలించిన పోలీసులు



**న్యూఢిల్లీ,ఆగస్టు 11ఆంధ్ర ప్రగతి:** బిహార్‌లో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ దేశ రాజధాని దిల్లీలో విపక్ష ఎంపీలు చేపట్టిన 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తతంగా మారింది. ఈ ర్యాలీకి అనుమతి లేదంటూ పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు బారికేడ్లు ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. దీంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా విపక్ష ఎంపీలను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు.బిహార్‌లో ఓట్ల జాబితా సవరణకు నిరసనగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో ఇండియా కూటమి ఎంపీలు ఈ ర్యాలీ చేపట్టారుమిగతాది 2లో...



## అణు బెదిరింపులకు భయపడం

అసిమ్ మునీర్ అణు వ్యాఖ్యలపై భారత్ ఘాటు స్పందన..

అది వారికి పరిపాటేనని కౌంటర్

2లో.

## ఏపీ మెగా డీఎస్సీ తుది ఫలితాలు విడుదల

మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం రిక్రూట్‌మెంట్

అధికారిక వెబ్‌సైట్‌లో అభ్యర్థులకు అందుబాటులో ఫలితాలు

ఈ మేరకు మెగా డీఎస్సీ కన్వీనర్ ఎం.వి. కృష్ణారెడ్డి వెల్లడి



AP DS

2లో.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రభ
తెలుగు దినపత్రిక



# హజ్-2026 యాత్ర కోసం 2649 దరఖాస్తులు

**కూటమి ప్రభుత్వం చర్యలతో భారీగా పెరిగిన హజ్ యాత్రికుల సంఖ్య**

**2019 తర్వాత ఏపీ నుండి అత్యధిక యాత్రికులు**

**విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం కు ప్రాధాన్యత**

**రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**




**అమరావతి ఆగస్టు 11ఆంధ్ర ప్రగతి:** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం చేపట్టిన చర్యల తో హజ్-2026 యాత్ర కోసం 2649 మంది యాత్రికులు ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకున్నారని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఇందులో 2314 మంది అర్హులుగా గుర్తించబడ్డారని, 2019 తర్వాత ఏపీ నుండి హజ్ యాత్రకు వచ్చిన దరఖాస్తుల్లో ఇదే అత్యధిక దరఖాస్తులని అమరావతి లో సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. విజయవాడ గన్నవరం ఎయిర్పోర్ట్ నుండి నుంచి వెళ్లే వారికి రూ. లక్ష ఆర్థిక సాయం అందిస్తామని సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం గత ఏడాది ప్రకటించిన విషయాన్ని మంత్రి ఫరూక్ గుర్తు చేశారు. హజ్ -2025 యాత్ర కు విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రాన్ని మొదటి ప్రాధాన్యతగా ఎన్నుకొని, తదుపరి సాంకేతిక కారణాలవల్ల హైదరాబాద్, బెంగళూరు కేంద్రాల నుండి 72 మంది యాత్రికులు హజ్ కు వెళ్లడం జరిగిందన్నారు. దిగ్విజయంగా హజ్ పూర్తి చేసి వచ్చిన ఈ హజీలకు ఒక్కొక్కరికి లక్ష ప్రకారం 72 మందికి మంజూరు చేయడం, 24 గంటల వ్యవధిలోనే వారి బ్యాంకు అకౌంట్లకు మొత్తాన్ని జమ చేసి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చిందని వెల్లడించారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం పునరుద్ధరణ, హజ్-2026 కు దరఖాస్తు గడువు పెంపు విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సకాలంలో జోక్యం చేసుకొని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంతో గన్నవరం పునరుద్ధరణతోపాటు, దరఖాస్తు గడువును కేంద్ర హజ్ కమిటీ పొడిగించిందన్నారు. గడువు పెంపుతో విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం ను మొదటి ప్రాధాన్యతగా ఎన్నుకునేందుకు ప్రభుత్వ విస్తృత ప్రచారంతో హజ్-2026 దరఖాస్తుదారుల్లో 389 మంది యాత్రికులు విజయవాడ ఎంబార్కేషన్ కు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. మరో 627 మంది యాత్రికులు రెండవ ప్రాధాన్యత ఎన్నుకున్నారని తెలిపారు. మొత్తం దరఖాస్తుదారుల్లో 128 మంది యాత్రికులు 65 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు కలవారని తెలిపారు. విజయవాడ కేంద్రాన్ని ఎన్నుకుని హజ్ యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసినవారికి రాష్ట్ర ప్రభుత్వం రూ. లక్ష ఆర్థిక సహాయం అందించడంతో హజ్ %-% 2026 యాత్రికుల నుండి విజయవాడ ఎంబార్కేషన్ ఎన్నుకోవడానికి విశేషమైన స్పందన లభించిందని మంత్రి ఫరూక్ తెలిపారు. హజ్-2025 కు ఏపీ నుండి 1618 మంది హాజీలు వెళ్ళగా, వీరందరి సౌకర్యాల కోసం తెలంగాణ,కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాల సహకారం, సమన్వయంతో ఏపీ ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. 2026 హజ్ కు విజయవాడ ఎంబార్కేషన్ పునరుద్ధరణ మరియు మొదటి ప్రాధాన్యతగా దీనికి విశేష స్పందన లభించడంతో కూటమి ప్రభుత్వం మరింత పకడ్బందీగా, విస్తృత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. విజయవాడ నుండి వెళ్లే ప్రతి హజ్ యాత్రికునిపై అదనపు ఛార్జీల భారం పడకుండా రూ. లక్ష ఆర్థిక సాయం ను కూటమి ప్రభుత్వం అందజేస్తుందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు.

# జిల్లాలపేర్లు.. సరిహద్దుల మార్పు?

(మొదటి పేజి తరువాయి)

ఈ నేపథ్యంలో ప్రజల నుండి వినతులకు ఆహ్వానిస్తున్నట్లు- మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. అయితే.. ఈ పేర్ల మార్పుతో జిల్లాల సంఖ్య పెరుగుతుందనే చర్చ జరుగుతోంది. గత వైసీపీ ప్రభుత్వం జిల్లాల పునఃవ్యవస్థీకరణ చేసినప్పుడు ఒక నియమం అంటూ.. పాటించకుండా అడ్డదిడ్డంగా చేశారని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. కానీ ఇప్పుడు నియమనిబంధనలతో మేధావుల సూచనల మేరకు జిల్లాల పేర్ల మార్పు.. సరిహద్దుల మార్పులకు పూనుకున్నట్లు- తెలిపారు. జిల్లా పేర్లు మార్పు విషయంలో కొత్తగా ఏర్పాటు- చేస్తున్న జిల్లాలకు పేర్లు పెట్టడంలోనూ వివాదాలు తలెత్తాయని మంత్రి చెప్పుకొచ్చారు. జిల్లా, మండల, గ్రామాల పేర్లను మార్చాలంటూ.. వాటి సరిహద్దులు మార్చాలంటూ.. ప్రజలు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వానికి పదే పదే విన్నవించుకున్నారని మంత్రి సత్యప్రసాద్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో పరిష్కార మార్గాలను చూపేందుకు మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో పాటు- మరో ఆరుగురి మంత్రుల బృందంతో మంత్రుల కమిటీని కూటమి ప్రభుత్వం ఏర్పాటు- చేసిందని గుర్తు చేశారు. కమిటీ- ఈనెల 13వ తేదీన మొదటిసారి సమావేశం కానున్నట్లు- పేర్కొన్నారు. కావున.. ప్రజలు, ప్రజా ప్రతినిధులు.. జిల్లా, మండల, గ్రామాల పేర్లు మార్పు, సరిహద్దుల మార్పుపైన వారి వినతులను సచివాలయానికి వచ్చి జీవోఎం కమిటీకి సమర్పించవచ్చు అని వివరించారు. ఈ జీవోఎం కమిటీలో మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ, హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, నీటి వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సభ్యులుగా ఉన్నట్లు- మంత్రి అనగాని వివరించారు. ప్రతి ఒక్కరూ జిల్లాల పేర్ల మార్పు విషయంలో తమ వినతులను.. అభ్యంతరాలను కమిటీకి అందిచాలని సూచించారు. వినతులను పరిశీలించిన అనంతరం వాటి ఆధారంగా జిల్లాల పేర్లు, సరిహద్దుల మార్పులకు కమిటీ చర్యలు తీసుకుంటుందని మంత్రి అనగాని స్పష్టం చేశారు.

# అణు బెదిరింపులకు భయపడం

**అసిమ్ మునీర్ అణు వ్యాఖ్యలపై భారత్ ఘాటు స్పందన..**
**అది వారికి పరిపాటేనని కౌంటర్**

**న్యూఢిల్లీ,ఆగస్టు 11ఆంధ్ర ప్రగతి:** అమెరికా గడ్డపై నుంచి పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ చేసిన అణు బెదిరింపులపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఇలాంటి అణు ప్రగల్భాలు పలకడం పాకిస్థాన్‌కు పరిపాటి అని, మిత్ర దేశం భూభాగం నుంచి ఇలాంటి బాధ్యతారహిత వ్యాఖ్యలు చేయడం విచారకరమని సోమవారం భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రంలోని టంపా నగరంలో పాకిస్థానీ సంతతి ప్రజలతో జరిగిన ఒక సమావేశంలో అసిమ్ మునీర్ ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేసినట్లు కథనాలు వెలువడ్డాయి. భవిష్యత్తులో భారత్‌తో యుద్ధం జరిగి, తమ దేశ మనుగడకే ముప్పు వాటిల్లితే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. "మేము అణ్వస్త్ర దేశం. మేం మునిగిపోతున్నామని అనిపిస్తే, మాతో పాటు సగం ప్రపంచాన్ని తీసుకుపోతాం" అని మునీర్ హెచ్చరించినట్లు సమాచారం.ఈ వ్యాఖ్యలపై భారత్ తీవ్రంగా స్పందించింది. "ఇలాంటి బాధ్యతారహిత వ్యాఖ్యల విషయంలో అంతర్జాతీయ సమాజం తన సొంత నిర్ధారణకు రాగలదు. ఉగ్రవాద గ్రూపులతో అంటకాగే పాకిస్థాన్ సైన్యం చేతిలో అణ్వాయుధాల నియంత్రణ, భద్రత ఎంత వరకు పటిష్టంగా ఉందనే దానిపై ఉన్న సందేహాలను ఈ వ్యాఖ్యలు మరింత బలపరుస్తున్నాయి" అని విదేశాంగ శాఖ తెలిపింది. ఇలాంటి అణు బ్లాక్‌మెయిల్‌కు లొంగే ప్రసక్తే లేదని, దేశ జాతీయ భద్రతను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని భారత్ స్పష్టం చేసింది.మరోవైపు, పాకిస్థాన్ అణ్వాయుధాలు కలిగిన ఒక బాధ్యతారహిత దేశమని కేంద్ర ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అమెరికా మద్దతు లభించినప్పుడల్లా పాకిస్థాన్ సైన్యం తన అసలు స్వరూపాన్ని బయటపెడుతుందని, ఇది ఎప్పటినుంచో జరుగుతున్నదేనని వ్యాఖ్యానించాయి. పాకిస్థాన్‌లో ప్రజాస్వామ్యం లేదని, అంతా సైన్యం నియంత్రణలోనే ఉందని ఈ వ్యాఖ్యలు నిరూపిస్తున్నాయని, ఆ దేశంలోని అణ్వాయుధాలు ఉగ్రవాదుల చేతుల్లోకి వెళ్లే నిజమైన ప్రమాదం ఉందని ఆ వర్గాలు ఆందోళన వ్యక్తం చేశాయి.సింధు నది జలాలపై భారత్ ఏదైనా ఆనకట్ట నిర్మిస్తే, దానిని పది క్షిపణులతో ధ్వంసం చేస్తామని కూడా మునీర్ హెచ్చరించారు. తమ వద్ద క్షిపణుల కొరత లేదని ఆయన వ్యాఖ్యానించినట్లు తెలిసింది.

# 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తతం

(మొదటి పేజీ తరువాయి)

పార్లమెంట్ నుంచి కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయానికి బయల్దేరారు. గత లోక్‌సభ ఎన్నికల్లో 'ఓట్ల చోరీ' జరిగిందంటూ ఎంపీలు నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, ఎన్సీపీ(ఎస్పీ) అధినేత శరద్ పవార్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ అఖిలేశ్ యాదవ్ సహా దాదాపు 300 మంది లోక్‌సభ, రాజ్యసభ విపక్ష ఎంపీలు పాల్గొన్నారు. అయితే.. ఈ ర్యాలీకి ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకపోవడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. సంసద్ మార్గ్‌లో భారీగా పోలీసులు మోహరించారు. ఈ రహదారిని బ్లాక్ చేసి బారికేడ్లు పెట్టారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అఖిలేశ్ యాదవ్ సహా కొంతమంది ఎంపీలు బారికేడ్లు దూకేందుకు యత్నించారు. వాటిపైకి ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు వారిని నిలువరించారు. విపక్ష ఎంపీలు అక్కడే బైఠాయించి నిరసన కొనసాగించారు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని బస్సుల్లో అక్కడి నుంచి తరలించారు.పార్లమెంట్ భవన్ నుంచి ఈసీ ఆఫీస్‌కు మార్చ్ చేపట్టింది. విపక్ష ఎంపీలంతా ర్యాలీలో పాల్గొన్నారు. కేంద్రానికి, ఈసీకి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించారు. వ్యతిరేక నినాదాలు చేశారు. అయితే



అనుమతి లేదంటూ బారికేడ్లు దగ్గర పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులతో ఎంపీలు వాగ్వాదానికి దిగారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇంతలో మహిళా ఎంపీలు, అఖిలేష్ యాదవ్ బారికేడ్లు దూకే ప్రయత్నం చేశారు. ఇదిలా ఉంటే ఆశ్చర్యంలో కాంగ్రెస్‌తో అంటీముట్టనట్టుగా ఉండే శశిథరూర్ అనూహ్యంగా రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీలో పాల్గొన్నారు. మరోవైపు, బిహార్ సమగ్ర సవరణ సర్వే సహా పలు అంశాలపై మాట్లాడేందుకు సమయం ఇవ్వాలని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ఈసీకి లేఖ రాశారు. ఇందుకు అనుమతించిన కేంద్ర ఎన్నికల సంఘం.. విపక్షాలతో భేటీకి అంగీకరించింది

## లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్..

(మొదటి పేజి తరువాయి)

ఆర్థిక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఓడరేవులు, విమానాశ్రయాలకు అనుసంధానించేలా శాటిలైట్ టౌన్ షిప్‌లను అభివృద్ధి చేయాలన్నారు. తద్వారా సంపద సృష్టి జరుగుతుందన్నారు. ఈ తరహా సమీకృత అభివృద్ధి ఎక్కడెక్కడ చేయగలమో.. ఏ విధంగా చేయగలమనే అంశాలపై బ్లూ ప్రింట్ సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం వద్ద నేషనల్ హైవేలు, రైల్వేలకు నిధుల కొరత లేదన్నారు. ప్రణాళికలు సిద్ధం చేసుకొని ప్రతిపాదనలు పంపితే నిధులు ఇచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని.. సద్వినియోగం చేసుకోవాలని చంద్రబాబు సూచించారు. మచిలీపట్నం, మూలపేట, చినగంజాం తదితర ప్రాంతాల్లో షిప్ బిల్డింగ్ యూనిట్ల ఏర్పాటుకు కొన్ని సంస్థలు ముందుకు వచ్చాయని అధికారులు సీఎంకు తెలిపారు. రాష్ట్రంలో షిప్ బిల్డింగ్ యూనిట్లు- ఎన్ని చోట్ల ఏర్పాటు- చేసేందుకు అనువుగా ఉన్నాయో చూడాలని సీఎం సూచించారు. పోర్టుల నిర్మాణం, షిప్ బిల్డింగ్ యూనిట్ల నిర్మాణం చేసే సమయంలో స్థానిక మత్స్య కారులకు ఇబ్బంది కలగకూడదన్నారు. కం-టైనర్ పోర్టుల ఏర్పాటు, అభివృద్ధిపై మరింత దృష్టి పెట్టాలని సూచించారు. గత ప్రభుత్వం నిర్వాకంతో కం-టైనర్ పోర్టు తమిళనాడుకు వెళ్లిపోయిందని.. అలాంటి పరిస్థితులు రాకూడదని సీఎం అన్నారు.

# లోక్‌సభలో నాలుగు కీలక బిల్లులకు ఆమోదం

(మొదటి పేజి తరువాయి)

దేశంలో అమలులో ఉన్న ఆదాయపు పన్ను బిల్లు 1961 నాటి ఆదాయ పన్ను చట్టం నిబంధనలకు అనుగుణంగా ఉంది. ఈ చట్టాన్ని సవరించి , సరైన విధంగా పటిష్టం చేసేందుకు ఈ నూతన ఆదాయపు పన్ను బిల్లు తీసుకువచ్చారు.ఈ బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందితే పాత చట్టం స్థానంలో కొత్త చట్టం అమలులోకి వస్తుంది. ఆదాయపు పన్ను చట్టం అంశాలను పరిశీలించేందుకు బిజెపి సీనియర్ ఎంపి బైజ్యనాథ్ పాండా సారధ్యంలో ఏర్పాటు- అయిన సెలెక్ట్ కమిటీ- సిఫార్సులను ఈ బిల్లులో పొందుపర్చారు. ఇక పన్నుల విధింపు సంబంధిత బిల్లు పన్నుల వ్యవస్థీకృత పద్ధతులలో మార్పునకు ఉద్దేశించింది. ఈ క్రమంలో ఈ ఏడాది తీసుకువచ్చిన ఫైనాన్స్ యాక్ట్‌ను కూడా సవరించడం జరుగుతుంది. ఈ ఏడాది ఫిబ్రవరి 13వ తేదీన లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఐటి బిల్లు 2025లో పలు మార్పులు చేర్పులను సెలెక్ట్ కమిటీ- సిఫార్సు చేసింది. ఇవి కూడా ఇప్పటి తాజా బిల్లులో చేరాయి. బీహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ సర్‌పై ప్రతిపక్షాలు సభలో తీవ్రస్థాయిలో నిరసనలు వ్యక్తం చేయడంతో సభా కార్యక్రమాల దశలో గందరగోళం ఏర్పడిన దశలోనే ఈ రెండు బిల్లులు ఆమోదం పొందినట్లు- సభాధ్యక్ష స్థానం నుంచి ప్రకటన వెలువడింది. ప్రతిపక్షాల ప్రాతినిధ్యం అంతకు ముందటి చర్చ పక్రియ లేకుండానే ఈ బిల్లు ఆమోదం పొందింది.క్రీడా విధానానికి సంబంధించిన అత్యంత కీలకమైన నేషనల్ స్పోర్ట్ గవర్నెన్ బిల్లును , నేషనల్ యాంటీ- డోపింగ్ సవరణ బిల్లును సోమవారం లోక్‌సభ ఆమోదించింది. సర్‌పై ప్రతిపక్షాల తీవ్ర నిరసనల నడుమనే ఈ బిల్లులు సభా సమ్మతి దక్కించుకుంది. స్వాతంత్యం÷-ర వచ్చిన తరువాత దేశంలో క్రీడా విధాన సంస్కరణల దిశలో తీసుకువచ్చిన బిల్లు ఇదే అని క్రీడల మంత్రి మనుసుఖ్ మాండవీయ తెలిపారు. క్రీడా రంగంలో ఏకైక సంస్కరణల అడుగు అని స్పందించారు. ఈ రెండు క్రీడా బిల్లులతో జవాబుదారి , సరైన న్యాయం, సుపరిపాలనకు వీలేర్పడుతుంది. క్రీడా సమాఖ్యలు సముచితంగా వ్యవహరించేందుకు వీలేర్పడుతుందని మంత్రి తెలిపారు. బిల్లులు సభలో ప్రవేశపెట్టిన సమయంలో సభలో ప్రతిపక్ష నాయకులు ఎవరూ లేరు. దేశ క్రీడా యవనికలో గణనీయ పరిణామానికి దారితీసే ఈ బిల్లుల దశలో ప్రతిపక్షాలు సభలో లేకపోవడం దురదృష్టకరం అని మంత్రి వ్యాఖ్యానించారు.

## కీలక ఆధారాలతో రెండో ఛార్జ్ షీట్

**అమరావతి,ఆగస్టు 11ఆంధ్ర ప్రగతి:** ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో సిట్ దూకుడు పెంచింది. తాజాగా ఏసీబీ కోర్టులో 200 పేజీలతో కూడిన రెండో ఛార్జ్ షీట్ ను దాఖలు చేసింది. ఈ ఛార్జ్ షీట్ లో ముగ్గురు నిందితుల పాత్రపై కీలక ఆధారాలను సిట్ పొందుపరిచింది. బాలాజీ గోవిందప్ప, ఐఏఎస్ ధనుంజయ్ రెడ్డి, ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి పాత్రలను వివరించింది. ఈ ముగ్గురి కాల్ డేటా రికార్డు, గూగుల్ టేకౌట్, ల్యాప్ టాప్ లోని వివరాలను ఛార్జ్ షీట్ లో సిట్ అధికారులు పొందుపరిచారు. లిక్కర్ పాలసీ రూపకల్పనలో ధనుంజయ్ రెడ్డి అడుగడుగునా జోక్యం చేసుకున్నారని తెలిపారు. ముడుపులు ఎవరెవరి వద్ద నుంచి ఎంత తీసుకున్నారు? ఎవరెవరికి ఎంత చేరింది? అనే వివరాలను కూడా పేర్కొన్నారు. విజయసాయిరెడ్డి, మిథున్ రెడ్డిలతో ఈ ముగ్గురు ఫోన్ లో మాట్లాడిన వివరాలను కూడా సేకరించినట్టు తెలిపారు. లిక్కర్ సిండికేట్ సమావేశాలకు ధనుంజయ్ రెడ్డి పలుమార్లు హాజరయినట్టు గూగుల్ టేకౌట్ సాక్ష్యాలను అటాచ్ చేశారు. బినామీ పేర్లతో పెట్టుబడులు కూడా పెట్టారని సిట్ అధికారులు తేల్చారు. గత జులై 19న 305 పేజీలతో సిట్ అధికారులు తొలి ఛార్జ్ షీట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

## ఏపీ మెగా డీఎస్సీ తుది ఫలితాలు విడుదల

**అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో వివరాలు**

**అమరావతి,ఆగస్టు 11ఆంధ్ర ప్రగతి:** ఏపీ మెగా డీఎస్సీ తుది ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు- మెగా డీఎస్సీ కన్వీనర్ ఎం.వి.కృష్ణారెడ్డి ఓ ప్రకటనలో వెల్లడించారు. ఏపిలో ప్రభుత్వం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నియామకానికి మెగా డీఎస్సీ నిర్వహించింది. మొత్తంగా 3,36,307 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఏడాది జూన్ 6 నుంచి జులై 2 వరకు 23 రోజుల పాటు- పరీక్షలు నిర్వహించారు. ఏపీతో పాటు- తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు,
ఒడిశాల్లోనూ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు- చేసి రెండు సెషన్లలో ఈ పరీక్షలను విజయవంతంగా ముగించారు. మెగా డీఎస్సీ పరీక్షలకు 92.90 శాతం మంది హాజరయ్యారు. అభ్యర్థుల నుంచి వచ్చిన అభ్యంతరాలను క్షుణ్ణంగా పరిశీలించి సవరించిన తుది కీ ఆధారంగా నార్మలైజేషన్ పక్రియ ద్వారా రూపొందించిన డీఎస్సీ తుది ఫలితాలను విడుదల చేసినట్లు- మెగా డీఎస్సీ కన్వీనర్ కృష్ణారెడ్డి తెలిపారు. అభ్యర్థులు పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్ ద్వారా తుది ఫలితాలు, స్కోర్ కార్డులను పొందవచ్చు. టెట్ వివరాలకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే అధికారిక వెబ్‌సైట్‌లో హాల్ టికెట్ నంబర్ ఎంటర్ చేయడం ద్వారా తమకు తామే -టె-ట్ వివరాలు సరిచేసుకోవడానికి అవకాశం ఇవ్వడమైంది. ఈ అవకాశం రెండు రోజులు మాత్రమే ఉంటుందని కృష్ణారెడ్డి తెలిపారు.

## సిఎం రేవంత్‌తో పిసిసి చీఫ్ బేటీ

**బిసి రిజర్వేషన్లు, తాజా రాజకీయాలపై చర్చ**

**హైదరాబాద్,,ఆగస్టు 11ఆంధ్ర ప్రగతి:**తాజా రీజకాయ పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ భేటీ అయ్యారు. బిసి రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై గంటన్నరకుపైగా సాగిన సమావేశంలో పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారని తెలుస్తోంది. అలాగే ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృత్రంగా తీసుకెళ్లడంపై నేతలిద్దరూ మాట్లాడుకున్నారు. ఈ నెల 16 లేదా 17 తేదీల్లో పీసీసీ, పీఏసీ భేటీ ఉండే అవకాశం ఉంది. ఈ సమావేశంలో మెజారిటీ- నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని నేతలు నిర్ణయించారు. ముఖ్యంగా 42శాతం బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై ఆ సమావేశంలోనే నిర్ణయం తీసుకోనున్నారు. బోర్డు, కార్పొరేషన్ డైరెక్టర్ల పోస్టుల నియామకాలు త్వరగా చేపట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. జనహిత పాదయాత్రలో ప్రజా విజ్ఞప్తుల పరిష్కారాలపై నేతలు చర్చించినట్లు- సమాచారం.

# ఐడిబిఐ బ్యాంకును బలహీనపరచవద్దు.

### దేశవ్యాప్త సమ్మెకు సంఘీభావంగా నిరసన ప్రదర్శన.

### -ఆర్థిక రంగ యూనియన్ల జాయింట్ ఫ్రంట్ నాయకులు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ ఆగస్టు 11:** లాభాల బాటలో నడుస్తున్న, లక్షల కోట్ల రిజర్వులున్న ఐడిబిఐ బ్యాంకును డిజిన్వెస్ట్ మెంట్ చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం దుర్మార్గమని ఎల్ఐసి యూనియన్ నంద్యాల బ్రాంచి సెక్రటరీ కేపీ మనోజ్ అన్నారు. స్థానిక ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయం ఎదుట ఎల్ఐసి యూనియన్ అధ్యక్షుడు రవి శంకర్ శుక్ల ఆధ్వర్యంలో ఐడిబిఐ బ్యాంక్ ఉద్యోగుల, అధికారుల దేశవ్యాప్త సమ్మెకు సంఘీభావ నిరసన ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో 2,100 బ్యాంకు శాఖలతో, 4 లక్షల కోట్ల రిజర్వు నిధులతో ఐడిబిఐ పనిచేస్తున్నదని అన్నారు. 10 ఏళ్ల కిందట నష్టాల్లో ఉన్న ఐడిబిఐ ని ఎల్ఐసి కొని దానిని లాభాల బాటలోకి తీసుకొచ్చిందని అన్నారు. గత మూడు సంవత్సరాల్లో పదివేల కోట్ల లాభాలు సాధించిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలోనే 7026 కోట్ల నిర్వహణ లాభాల్ని, 209 కోట్ల నికర లాభాన్ని ఐడిబిఐ సాధించిందన్నారు. ఇంత గొప్పగా పని చేస్తున్న ఐడిబిఐ ని డిసిన్వెస్ట్ చేయాలనుకోవటం ప్రైవేటు, విదేశీ కంపెనీలకు ఊడిగం చేయడమేనని అన్నారు. అలాగే రీజనల్ రూరల్ బ్యాంక్ ల షేర్లు అమ్మడానికి ఐపీఓ విడుదల చేయాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఉందని అన్నారు. ఇన్సూరెన్స్ రంగంలో 100% ఎఫ్డిఐ అనుమతించి విదేశీ కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం ఎర్ర తివాచీ పరుస్తోందని అన్నారు. దేశ ఆత్మ నిర్భర ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే ఇలాంటి చర్యలను "జాయింట్ ఫ్రంట్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ ఇన్ ఫైనాన్షియల్ సెక్టార్" ఆధ్వర్యంలో తాము ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. ఈ నిరసన ప్రదర్శనలో యూనియన్ నాయకులు హరిప్రియ,రమేష్ బాబు,రామకృష్ణుడు,శేషగిరి,షాకీర్ ,శ్రీవల్లి,దస్తగిరి,శివ నందిని,సత్యనారాయణ,రంగన్నతదితరులు పాల్గొన్నారు.

# మయన్మార్ లో కిడ్నాప్ కు గురైన ఆంధ్రప్రదేశ్ వారిని సురక్షితంగా తీసుకురండి.

### ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఆగస్టు 11:** ఆంధ్రప్రదేశ్ కు చెందిన యువకులు ఉపాధి నిమిత్తం మయన్మార్ దేశానికి వెళ్లి అక్కడ కిడ్నాప్ కు గురయ్యారనీ వారిని సురక్షితంగా భారత్ కు తీసుకోచ్చేలా కేంద్ర ప్రభుత్వం చూడాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. ఢిల్లీలో సోమవారం భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి బి. శ్యామ్ ను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కలిశారు. ఈ సందర్భంగా విదేశాంగ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి బి. శ్యాం తో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ మయన్మార్ దేశ సరిహద్దు వద్ద మోసపూరితంగా బంధించబడి తీవ్రమైన హింస, బలవంతపు పనులకు గురవుతున్న ఆంధ్రప్రదేశ్ లోని నంద్యాల జిల్లా యువకులు గండబోయిన భువనేశ్, గండబోయిన దినేశ్ సహా 10 మంది భారతీయుల రక్షణ కోసం అత్యవసర చర్యలు తీసుకోవాలని కోరారు. వీరిని వెంటనే గుర్తించి సురక్షితంగా భారత్ కు తీసుకురావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మన పౌరుల భద్రత, గౌరవం మా ప్రథమ కర్తవ్యమని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.

# రైతుల మనస్సులు పులకరించే రోజు ఎప్పుడు..?



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 11:**
హంద్రీనీవా ప్రధాన కాలువలో 3250 క్యూసెక్కుల నీటి ప్రవాహాన్ని చూసి తన "మనసు పులకరించిందని" ఎక్స్ ద్వారా చంద్రబాబు నాయుడు చేసిన ప్రకటన నేపథ్యంలో హంద్రీ – నీవా పూర్తి ఆయకట్టుకు నీరు అందించి "రైతుల మనస్సులు" కూడా ఆనందంతో పులకరించేలా ముఖ్యమంత్రి కార్యాచరణ చేపట్టాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. సోమవారం నంద్యాల సమితి కార్యాలయంలో బొజ్జా మాట్లాడుతూ...40 సంవత్సరాల క్రితం 3,850 క్యూసెక్కుల సామర్థ్యంతో ప్రారంభమైన హంద్రీ-నీవా ప్రాజెక్టు నిర్మాణం నేటికీ నత్త నడకన సాగుతోందని విచారణ వ్యక్తం చేశారు. ఈ నిర్మాణం మొదలైన తర్వాత మొత్తంగా 16 సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు బాధ్యతలు నిర్వహించినా ఈ ప్రాజెక్టు పురోగతి ముందగించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏది ఏమైనప్పటికీ ఆలస్యంగానైనా నేటికీ 3,250 క్యూసెక్కుల నీరు ప్రధాన కాలువలో ప్రవహించేలా కృషి చేసిన చంద్రబాబు నాయుడు గారికి బొజ్జా అభినందనలు తెలియజేశారు. ఈ ప్రాజెక్టు లక్ష్యం 6 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించడం... కానీ ఆ లక్ష్యంలో 15% ఆయకట్టుకు కూడా నీరు అందని పరిస్థితి ఇంకా కొనసాగుతూనే ఉంది. హంద్రీ-నీవా ప్రాజెక్టులో భాగంగా మొట్టమొదటి దశలో మొట్ట మొదటి పెద్ద రిజర్వాయర్ పందికోన రిజర్వాయర్ ద్వారా కరువు పీడిత పశ్చిమ కర్నూలు ప్రాంతంలో 61,400 ఎకరాలకు నీరు అందించాల్సింది. కానీ నేటికీ 10,000 ఎకరాలకు కూడా నీరు అందించలేని పరిస్థితి ఉందని తెలిపారు. ఇదే సందర్భంలో కర్నూలు పశ్చిమ ప్రాంతంలోని డోన్, పత్తికొండ నియోజకవర్గాలలోని 106 చెరువులకు హంద్రీనీవా నీటిని నింపి కోనసీమ చేస్తామని 2014 నుండి ప్రకటన చేస్తూ వచ్చిన మీ ప్రభుత్వమే దీన్ని 66 చెరువులకు కుదించింది. నేడు 66 చెరువులకు హంద్రీనీవా ద్వారా నీటిని నింపడానికి ఏర్పాట్లు అన్నీ జరిగినా కేవలం నిర్వహణ సంబంధించిన ఏజెంట్లను ఏర్పాటు చేయకపోవడంతో ఆ ప్రాంతం త్రాగు, సాగునీరు అందక కరువుతో అల్లాడుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా హంద్రీనీవా ప్రాజెక్టుకు సంబంధించిన రిజర్వాయర్ల పూర్తిస్థాయి నిర్మాణం, డిస్ట్రిబ్యూటరీస్, పంట కాలువల నిర్వహణ, చెరువులకు నీటి పంపిణీ నిర్మాణ సంస్థ ఏర్పాటు తదితర అంశాలపై దృష్టి సారించి డోన్, పత్తికొండ నియోజకవర్గాలలోని 66 చెరువులకు, పందికోన రిజర్వాయర్ ఆయకట్టుతో సహా హంద్రీ-నీవా ఆయకట్టుకు పూర్తిగా నీరు అందేలా చేయాలని చంద్రబాబునాయుడు కి బొజ్జా విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం దీనికి తగినట్లుగా కార్యాచరణ చేపట్టి పూర్తి చేసిన రోజే "రైతుల మనసు నిజంగా పులకరిస్తుందిని" బొజ్జా పేర్కొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని

## మంత్రి ఫరూక్ కు వినతిపత్రం ఇచ్చిన ఐరా ప్రతినిధులు.

### సానుకూలంగా స్పందించిన మంత్రి ఎన్ ఎండి ఫరూఖ్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 11:**
రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టు సోదరులందరికీ కొత్త అక్రిడేషన్ కార్డులతో పాటు,ఇళ్ల స్థలాలు కూడా ఇవ్వాలని ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ మంత్రి ఎన్ ఎండి ఫరూఖ్ ను కోరారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిన కూడా అర్హులైన పాత్రికేయులకు నేటికీ క్రొత్త అక్రిడేషన్ లు ఇవ్వలేదని,ప్రభుత్వం మూడు మాసాలకు ఒకసారి పొడిగిస్తూ వస్తుందని,ఈసారి పొడిగించకుండా క్రొత్త అక్రిడేషన్ కార్డులను ఇవ్వాలని ఐరా రాష్ట్ర అధ్యక్షులు జయ ప్రకాశ్ నారాయణ మంత్రికి విన్నవించారు.

గత ప్రభుత్వం వల్ల ఎంతో మంది అర్హులైన పాత్రికేయులు అక్రిడేషన్ సౌకర్యం కోల్పోయారని, కూటమి ప్రభుత్వం రాకతో అందరికీ కొత్త అక్రిడేషన్ లు వచ్చేలా చూడాలని వారు మంత్రిని కోరారు.

అలాగే జర్నలిస్ట్ లకు యాక్సిడెంటల్ ఇన్స్యూరెన్స్ పథకాన్ని తిరిగి పునరుద్ధరించాలని,అంతే కాకుండా ముఖ్యంగా రాష్ట్రంలోని పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు అందని ద్రాక్షగా మారాయని అన్నారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా తక్షణమే ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు,ఇంటి నిర్మాణానికి సహకరించాలని మంత్రిని కోరారు. అంతే కాకుండా దీర్ఘకాలికంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి పాత్రికేయునికి పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు.

ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలన్నీ కూడా జర్నలిస్టులు అందరికీ అదే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టు పిల్లలందరికీ ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలల్లో 50% ఫీజు రాయితీ కల్పించేలా ప్రభుత్వం ప్రత్యేక జీ.ఓ ను విడుదల చేయించాలని విన్నవించారు.

జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అక్రిడేషన్ కమిటీలో అన్ని యూనియన్ల ప్రాధాన్యత కల్పించే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులందరికీ ప్రభుత్వమే ఉచితంగా ఇళ్ల స్థలాలు ఇచ్చి,ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. నంద్యాల పట్టణంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయుటకు 20 సెంట్ల స్థలాన్ని కేటాయించి నూతనంగా ప్రెస్ క్లబ్ నిర్మించాలని మంత్రిని కోరడం జరిగిందని అన్నారు. న్యాయ శాఖ మంత్రి ఫరూఖ్ పాత్రికేయుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ జర్నలిస్ట్ ల పిల్లలకు ప్రైవేట్,కార్పొరేట్ లో 50% రాయితీ కలెక్టర్ తో మాట్లాడి నంద్యాల జిల్లాలో ఉన్న పాత్రికేయుల పిల్లలకు రాయితీ కల్పించే విధంగా చూస్తానని అన్నారు. అలాగే త్వరితగతిన పాత్రికేయులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రిపోర్టర్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి జాషువా బాబు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ్ బాబు,సభ్యులు విజయానంద్,రాజ్ కుమార్, రావూఫ్,మోహన్, విజయ్,తులసిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేస్తాం

### మంత్రి ఎన్ఎండి ఫరూక్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 11:**
నంద్యాల వ్యవసాయ మార్కెట్ యార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు అధికారులు మార్కెట్ పాలకవర్గం సమన్వయంతో కృషి చేద్దామని నూతన మార్కెట్ యాడ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు అన్నారు. సోమవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో తన చాంబర్లో చైర్మన్ గుంటుపల్లి హరిబాబు అధ్యక్షతన తొలి సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ మార్కెట్ యార్డుకు సంబంధించిన అభివృద్ధి పనులు, రైతులకు కల్పించాల్సిన సౌకర్యాలు , సహకారాలపై చర్చించడం జరిగిందన్నారు అలాగే మార్కెట్ యార్డ్ నందు ఆఫీస్ బిల్డింగ్ మరమ్మతులకు 10 లక్షల రూపాయలు, ఎగ్జిస్టింగ్ కాంపౌండింగ్ వాల్ మరియు డ్యామేజ్డ్ కోషన్స్ రిపేర్ చేయడానికి 10 లక్షలు మరియు కొన్ని మరమ్మత్తుల నిమిత్తం మొత్తం కోటి 70 లక్షల రూపాయలతో పనులను ఆమోదించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి నూతన పాలకవర్గాన్ని ఏర్పాటు చేసిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ కు కృతజ్ఞతలు తెలిపారు కోటి 70 లక్షల రూపాయలతో మార్కెట్ యార్డ్ అభివృద్ధి పనులను ప్రపోజల్ పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి కల్పన , మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రంగ ప్రసాద్ , డైరెక్టర్లు స్వామి నాయక్ , అజ్మీర్ , నూర్ భాషా, మదర్సా, రవికుమార్, విజయ గౌరీ, పరిమళ, అనసూయ, నాగలక్ష్మి , లీలావతి, నాగమ్మ, సుమలత తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి

# ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 11:**
ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఈ నేపథ్యంలో ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం పిజిఆర్ఎస్లో జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గనియాకకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు వి ఏసురత్నం, ఏపీ ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్,తో పాటు ఆటో యూనియన్ నాయకులు నాగరాజు, ఎల్లాసుబ్బుడు, నాగేంద్ర, సురేష్,గంగయ్య,బాలు, ఓబులేసు, స్వామన్న లతోపాటు 100 మంది డ్రైవర్లు పాల్గొనడం జరిగింది. అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షులు వి ఏసురత్నం,ఆటోవర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నత చదువులు చదువుకున్న యువత ఉద్యోగాలు లేని నిరుద్యోగులు అనేక మంది వ్యవసాయం లాభసాటి లేక ప్రైవేట్ ఫైనాన్సర్స్ వద్ద అప్పులు, బ్యాంకుల్లో లోన్లు తీసుకొని ఆటోలు కొనుగోలు చేసి ప్రతినెల ఇ.ఎం.ఐలు చెల్లిస్తూ, పిల్లల్ని చదివించుకుంటూ, కుటుంబాలను పోషించుకుంటూ జిల్లాలో సుమారు ప్రత్యక్షంగా, పరోక్షంగా 30 వేల కుటుంబాలు స్వయం ఉపాధి పొందుతున్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే ఆటో డ్రైవర్లకు బాడుగలు తగ్గుతాయి. కాబట్టి ఆటో కార్మికుల ఉపాధి దెబ్బతింటుంది. ఆటో కార్మికులమైన మేము మహిళల ఉచిత బస్సు పథకానికి వ్యతిరేకం కాదు. మాకు బాడుగలు తగ్గుతాయి కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న ప్రతి ఆటో కార్మికుడికి వాహన మిత్ర పథకం కింద సంవత్సరానికి 25,000 ఇచ్చి ఆదుకోవాలని కోరుచున్నాము. ఇప్పటికే పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతో ఇబ్బందులు పడుతున్నాము. అలాగే పెట్రోల్, డీజిల్, గ్యాస్పై విధించిన వ్యాట్ తగ్గించాలి. 2019లో గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 21 రద్దు చేయాలి. అన్ని రకాల ఫీజులు పెనాల్టీలు తగ్గించాలి. ఇన్సూరెన్స్ ప్రీమియం తగ్గించాలి. వాహన కొనుగోలుకి బ్యాంకుల ద్వారా నాలుగు లక్షల రూపాయలు సబ్సిడీతో కూడిన వడ్డీ లేని రుణాలు మంజూరు చేయాలి. పట్టణ, మండల కేంద్రాలలో ప్రయాణికులకు అవసరమైనచోట పార్కింగ్ స్థలాలు కేటాయించాలి. ఓలా, ఓబర్ కంపెనీలు నడుపుతున్న యాప్ రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వమే యాప్ నిర్వహించాలి. వాహన ఫిట్నెస్ ఏ.టి.ఎస్ ఆటోమేటిక్ ట్రాక్లు ప్రైవేటు వారికి ఇవ్వడం రద్దు చేయాలి. వాహన ఫిట్నెస్ ను ప్రభుత్వమే నిర్వహించాలి. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భారతీయ న్యాయ సంహితలో డ్రైవర్లకు భారీ పెనాల్టీలు, జైలు శిక్షలు విధించే బి.ఎన్. ఎస్లోని 106(1) %ఆ% (2) సెక్షన్లు రద్దు చేసేవిధంగా పార్లమెంట్లో మన ఎంపీలు డిమాండ్ చేయాలి. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# ఎన్నికల కమిషన్ తీరు చూస్తే అనుమానంకలుగుతుంది.

**బీజేపీ అధికారం కోసం ఎన్నికల కమిషన్ నే కలుషితం చేశారు. -రాహుల్ గాంధీ అడిగే సందేహాలకు ఈ సి బదులివ్వాలి.**

**కాంగ్రెస్ పార్టీ డోన్ నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ గార్లపాటి మద్దులేటీ స్వామి. నంద్యాల డిసిసి ఉపాధ్యక్షులు ఉన్నిగొర్ల జనార్దన్.**

**ఆంధ్ర ప్రగతి డోన్ ఆగస్టు 11:**
ఢిల్లీ లో లోకసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ ని, ఏం పి శ్రీమతి ప్రియాంక గాంధీ, ని, మరియు ఇండియా కూటమి నాయకులు ఈ రోజు ఢిల్లీ లో ఎన్నికల కమిషన్ డిజిటల్ ఓటర్ లిస్ట్ ఇవ్వాలని, ఓటర్ జాబితా తప్పుల తడకతో ఉందని, దాన్ని సరి చేయాలనీ ధర్నా చేస్తున్న నాయకులను అరెస్ట్ చేయడం దారుణమని, కాంగ్రెస్ పార్టీ డోన్ నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ గార్లపాటి మద్దులేటీ స్వామి, నంద్యాల డిసిసి ఉపాధ్యక్షులు ఉన్నిగొర్ల జనార్దన్ లు ఖండిచారు..ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు. అనేది పునాది లాంటిది, అలాంటి ఓటు ను ఎన్నికల కమిషన్ విలువ లేకుండా ఓటర్ జాబితాను విచ్చలవిడిగా నకిలీ ఓట్లతో, డబుల్ ఓట్లతో, తయారు చేసి బీజేపీ గెలుపు కు సహకరించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే, ఈ దేశములో సమానత్వం కనిపించేది ఒక



ఓటు మాత్రమే కనిపిస్తుందని,ఒక పూట కూడా తిండి దొరకని పేదవాడికైనా, లక్షల కోట్లు ఉన్న ధనవంతుడికైనా ఓటు దగ్గర సమానమే అని-ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన ఎన్నికల కమిషన్ బిజెపికి కాపు కాస్తున్నదని,

మా నాయకుడు అడిగిన
డిజిటల్ ఓటర్ జాబితా ఎందుకు ఇవ్వడం లేదు ?
సీసీటీవీ ఆధారాలు ఎందుకు నాశనం చేశారు ?
నకిలీ ఓటర్ల జాబితా ఎందుకు తారుమారు అయింది ?
ప్రతిపక్ష నేతలను ఎందుకు బెదిరిస్తున్నారు ?
ఈ ప్రశ్నలకు జవాబు ఇవ్వలేక అరెస్ట్ లు చేస్తారా? ఈ పరిణామాలు చూస్తూ ఉంటే ఎన్నికల కమిషన్, బీజేపీ ఒకటై ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాలరాస్తున్నారని, వారు విమర్శించారు. ఈ కార్యక్రమం లో డోన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామి, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు జనార్ధన్,డోన్ మండల అధ్యక్షులు పఠాన్ మహబూబ్ హుస్సేన్, పట్టణ అధ్యక్షులు వై. శేఖర్, ప్యాపీలి మండల అధ్యక్షులు శనగల మహేంద్ర నాయుడు, డిసిసి కార్యదర్శి మధు సూదన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# కుప్ప కూలిన మట్టిమిద్దే బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన టిడిపి నేతలు.

**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల ఆగస్ట్ 11:**
మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో అధిక వర్షాలకు కుప్పకూలిన మట్టి మిద్దే బాధితులకు తెలుగుదేశం పార్టీ నాయకులు ఉల్లి వెంకటసుబ్బయ్య, కొత్తపేట జీక్రియా, అల్లా బకాష్, తదితరులు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. మట్టి మిద్దె కూలిపోయి ఇంట్లోని సామాగ్రి ఆహార వస్తువులు దుస్తులు మట్టిపాలయ్యి కష్టాల కడలిలో కన్నీళ్ళ బాధలో ఉన్న బాదిత కుటుంబ సభ్యులైనటువంటి గుర్రం అశోక్ అనురాధ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే



భూమా అఖిల ప్రియ ఆదేశాల మేరకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశామని టిడిపి నేతలు పేర్కొన్నారు. మట్టి మిద్దె కూలిపోయిన సంఘటనను సైతం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి దృష్టికి తీసుకువెళ్లి బాధిత కుటుంబానికి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని అన్నారు. ప్రస్తుతం కూలిపోయిన మట్టి మిద్దె ప్రక్కన ఉన్నటువంటి మరో గదులు కూలెందుకు సిద్ధంగా ఉన్నాయని కుటుంబ సభ్యులు ఎవరు అటువైపు వెళ్ళకుండా జాగ్రత్త వహించాలని బాధిత కుటుంబానికి సూచించినట్లు ఉల్లి వెంకటసుబ్బయ్య తెలియజేశారు. కేసీ కెనాల్ టీసీ మెంబర్ కొత్తపేట జిగ్రియా మాట్లాడుతూ అధిక వర్షాల కారణంగా మట్టి మిద్దెలు పాత గోడలు శిథిలావస్థకు చేరిన నివాసాలలో ఎవరు ఉండకూడదని ప్రత్యామ్నాయ వసతులు చూసుకోవాలని తెలియజేశారు. కూలెందుకు సిద్ధంగా ఉన్న పురాతన గోడలు మట్టి మిద్దెలు ఉంటే గ్రామపంచాయతీ దృష్టికి తీసుకువెళ్లి తొలగించుకోవాల్సిన అవసరం సంబంధిత ఇంటి యజమానులకు ఎంతైనా ఉందని ప్రమాదాలు జరగకముందే స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. బాధిత కుటుంబ సభ్యుల అదృష్టం దేవుడి ఆశీర్వాదం కారణంగా ప్రాణాపాయం తప్పిందని ఉల్లి వెంకటసుబ్బయ్య, తెలియజేశారు. ఆపదలో ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాన్ని ఆదుకోవడంలో ఆత్మసంతృప్తి ఉంటుందని ఈ సందర్భంగా ఉల్లి వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో అల్లా బకాష్ మరియు కొత్తపేట బ్రదర్స్ టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారులు బాధితుల సమస్యలపై నిర్లక్ష్యం చూపరాదు.

**ప్రజల సమస్యలు నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలి. -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 11:**
జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పిజిఆర్ఎస్ సమస్యలపై నిర్లక్ష్యం చూపకుండా నిర్ణీత గడువు లోపల పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు.
సోమవారం కలెక్టరేట్లోని పీజీ ఆర్ఎస్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్, డిఆర్వో లు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారిగణియా మాట్లాడుతూ...
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అందిన అర్జీలను అధికారులు నిర్లక్ష్యం చూపకుండా వేగవంతంగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన ప్రతి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారునికి అర్థమయ్యే విధంగా ఎండార్స్మెంట్ పంపాలన్నారు.
ముఖ్యమంత్రి కార్యాలయం నుండి అందిన ఫిర్యాదులపై కూడా ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత కాలవ్యవధిలోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదుల పరిష్కారంపై సీఎంఓ




కార్యాలయం నేరుగా పర్యవేక్షిస్తున్న నేపథ్యంలో ఏమాత్రం అశ్రద్ధ చేయకుండా సమస్యలను పరిష్కరించాలన్నారు.
ఇప్పటికే బియాండ్ ఎస్ఎల్ఏ ఉన్న దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎన్నో వ్యయ ప్రయాసాలకోర్చి పిజిఆర్ఎస్ కార్యక్రమానికి వస్తుంటారని అధికారులు వారి సమస్యలను దృష్టిలో ఉంచుకొని సావధానంగా సమస్య పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు.

**ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు.**
నంద్యాల మండలం, నడిగడ్డవీధికి చెందిన షేక్ నబిరసూల్ తనకు సొంత ఇల్లు లేదని ప్రస్తుతం బాడుగ ఇంటిలో ఉంటూ ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నానని తనకు ఇంటి స్థలం మంజూరు చేయాలని కలెక్టర్ కు అర్జీ సమర్పించారు.
బండిఆత్మకూరు మండలం, నారాయణపురం గ్రామానికి చెందిన షేక్ కరీముల్లా తనకు భూమి లేదని కానీ వేరే వాళ్ళ భూమి తన పేరు మీద చూపడంతో తన కుమార్తెకు ప్రభుత్వం అందజేస్తున్న తల్లికి వందనం వర్తించలేదన్నారు. కావున తన పేరు మీద ఉన్న ఇతరుల భూమిని తొలగించి తనకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కు అర్చి సమర్పించారు.
నంద్యాల మండలం, కానాలగ్రామానికి చెందిన షేక్ ఖాజాబీ తన కుటుంబానికి చెందిన హౌసింగ్ మ్యాపింగ్ లో గుర్తు తెలియని వ్యక్తిని చేర్చడంతో తమకు ప్రభుత్వ పథకాలు అందడం లేదని వెంటనే ఇతనిని మా హౌసింగ్ మ్యాప్ నుంచి తొలగించాలని జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించారు.
ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వివిధ సమస్యలపై ప్రజలు కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో బటన్ హెూల్ ఆపరేషన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్.

**డోన్ 100పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలి.**





**ఆంధ్ర ప్రగతి డోన్ ఆగస్టు 11:**డోన్ పట్టణంలో ఉన్న 100పడకల ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెండ్ హనీఫ్ సార్ ని కలిసి వినతి పత్రం ఇచ్చిన అఖిల భారత యువజన సమాఖ్యనంద్యాల జిల్లా అధ్యక్షుడు రణత్ యాదవ్ డోన్ మండల కార్యదర్శి జి పృధ్వీ కుమార్. ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు హరి. ఏఐటీయూసీనియోజవర్గ కార్యదర్శి అబ్బాస్ ఏఐవైఎఫ్ మండల సహాయ కార్యదర్శి నాగరాజు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డోన్ పట్టణంలో ఉన్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి కి డోన్ నియోజకవర్గంలో ఉన్న డోన్, బేతంచేర్ల, ప్యాపిలి మండలాల మహిళలే కాక పక్క మండలాల్లోని మహిళలు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం వస్తుంటారు.కానీ డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ కోత ఆపరేషన్ మాత్రమే చేస్తూ కొన్ని కొన్ని సమస్యల కారణంగా బటన్ హెూల్ ఆపరేషన్ సౌకర్యం లేనందువలన ప్రైవేట్ ఆసుపత్రిలో చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది ప్రైవేట్ హాస్పిటల్లో చేయించుకోవాలంటే సామాన్య పేద ప్రజలకు దాదాపు 25000వేల రూపాయల నుంచి 30000వేల రూపాయలు ఖర్చు వస్తుంది. కాబట్టి సామాన్య ప్రజలకు ఇది చాలా ఆర్థిక భారంగా అని వారు అన్నారు తక్షణమే బటన్ హెూల్ ఆపరేషన్ సౌకర్యం కల్పించాలని అదేవిధంగా ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేసి ట్రామాకేర్ సెంటర్, ఐసీయు ఏర్పాటు చేసి సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వారు అన్నారు .ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# మట్టి మిద్దె కూలి చనిపోయిన కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం.

**కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థిని ప్రసన్నకు 4.50 లక్షల మెగా చెక్కు**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 11:**
చాగలమర్రి మండలం, చిన్నవంగలి గ్రామానికి చెందిన తల్లపురెడ్డి గురుశేఖర్ రెడ్డి మట్టిమిద్దే కూలి అక్కడికక్కడే నలుగురు కుటుంబ సభ్యులు మృతి చెందడం జరిగింది.సోమవారం పిజిఆర్ఎస్ హాల్లో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా చేతుల మీదుగా మృతుల కుటుంబ సభ్యులకు రూ. 4.50 లక్షల మెగా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ...నంద్యాల జిల్లా, చాగలమర్రి మండలం, చిన్నవంగలి గ్రామంలో 2024వ సంవత్సరం, ఆగస్టు 2వ తేదీన భారీ వర్షాల వల్ల మట్టిమిద్దే కూలి (తల్లపురెడ్డి గురుశేఖర్ రెడ్డి) కుటుంబ యజమాని, భార్య దస్తగిరమ్మ, కుమార్తెలు




పవిత్ర, గురులక్ష్మి, నలుగురు అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందన్నారు. కాగా తల్లపురెడ్డి గురుశేఖర్ రెడ్డి రెండవ కుమార్తె ప్రసన్న ప్రొద్దుటూరులోని ప్రభుత్వ హాస్టల్లో చదువుతూ ఉండటంతో ప్రమాదం నుంచి బయటపడిందన్నారు. కుటుంబ సభ్యులందరూ మృతి చెందడంతో ఆమె దిక్కులేని విద్యార్థినిగా మిగిలిపోయింది. దీంతో కడప జిల్లా, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు కానగూడూరు బ్రాంచ్ వారు పిఎం ఎస్ బివై నుంచి రూ. 2 లక్షలు, మరియు పి ఎం జెజెవై నుంచి రూ. 2లక్షలు, క్రాప్ లోన్ యాక్సిడెంటల్ బీమాకు సంబంధించి రూ.50 వేలు, మొత్తం రూ.4.50 లక్షల మెగా చెక్కును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థిని ప్రసన్న, మరియు ఆమె అవ్వ ఆవుల రామసుబ్బమ్మకు అందజేయడం జరిగింది.
ప్రసన్న చిన్న వయసులోనే కుటుంబ సభ్యులందరినీ కోల్పోయి ఒంటరి విద్యార్థినిగా ఉండడం చాలా బాధాకరంగా ఉందన్నారు. ప్రస్తుతం ప్రసన్న కడపలోని నారాయణ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ ఎంపీసీ చదువుతోందని ఆమె చదువుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ప్రసన్న బాగా చదివి భవిష్యత్తులో మంచి ఉద్యోగం సంపాదించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.
ప్రసన్నకు ఆర్థిక సహాయం అందజేయడంలో కృషిచేసిన ఆళ్లగడ్డ ఆంధ్ర అక్షరాస్యత కేంద్రం వారిని జిల్లా కలెక్టర్ అభినందించారు. ఆర్థిక సాయం అందజేసినందుకు జిల్లా కలెక్టర్ కి, అధికారులకు ప్రసన్న ఆమె అవ్వ కృతజ్ఞతలు తెలిపారు.

# హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలి.

**ఈనెల 12న నంద్యాల పట్టణంలో బ్రహ్మాండమైన ర్యాలీ.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు, 11:**79వ స్వాతంత్రదినోత్సవం సందర్భంగా జాతీయ సమైక్యతలో భాగంగా నిర్వహించే హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పిలుపునిచ్చారు.సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో జిల్లాలో నిర్వహించే 'హర్ ఘర్ కా తిరంగా' కార్యక్రమం నిర్వహణపై జిల్లా అధికారులకు కలెక్టర్ పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో ప్రతి గ్రామ పంచాయతీల్లో, మండలాల్లో, జిల్లా కేంద్రంలో నిర్వహించే హర్ ఘర్ గా తిరంగా కార్యక్రమంలో పౌరులు, విద్యార్థిని, విద్యార్థులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. అదే విధంగా ఉపాధి హామీ పనుల్లో భాగంగా అమృత్ సరోవర్ పనులు జరిగిన ప్రాంతాల్లో ఫోటోలు దిగి సంబంధిత సైట్ లో అప్లోడ్ చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలను త్రివర్ణ రంగులతో కూడిన దీపాలతో అలంకరించాలన్నారు. అదే విధంగా హర్ ఘర్ తిరంగా సైట్ లో అందరూ నమోదై, అందుకు సంబంధించిన సర్టిఫికెట్ ను కూడా డౌన్ లోడ్ చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు.ఈనెల 12న నంద్యాల పట్టణంలో మార్కెట్ యార్డు నుండి గాంధీ చౌక్ వరకూ హర్ ఘర్ తిరంగా పై బ్రహ్మాండమైన ర్యాలీ నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇందులో ప్రతి ఒక్కరు పాల్గొనాలన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బేతంచర్లలో విషజ్వరాలు ప్రబలకుండా ప్రజల ప్రాణాలు కాపాడాలి.

**డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ నియంత్రణలో అధికారులు విఫలం.**

**పట్టణంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలి. -భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) డిమాండ్.**

**ఆంధ్ర ప్రగతి బేతంచెర్ల ఆగస్టు 11:**
బేతంచర్ల పట్టణంలోని ప్రజలను విష జ్వరాలు డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి ప్రాణాంతక జ్వరాలు నుండి పసిపిల్లల మరియు ప్రజల ప్రాణాలను కాపాడాలని సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ హరిప్రసాద్ కు వినతి పత్రం సమర్పించారు అనంతరం మాట్లాడుతూ వాతావరణ మార్పుల కారణంగా పట్టణంలోని ప్రజలు, పసిపిల్లలు, వృద్ధులు, గర్భిణీ మహిళలు విష జ్వరాల బారినపడి తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సుమారుగా పది రోజులైనా జ్వరాలు తగ్గని పరిస్థితి ఉందని వీటి ద్వారా సామాన్య పేద మధ్యతరగతి ప్రజలు వైద్యం కోసం వేలాది రూపాయలు ఖర్చు చేసి ఆర్థికంగా చిదిగిపోతున్నారని పట్టణంలో ప్రైవేట్ వైద్యం పేరుతో ఆర్థిక దోపిడీ జరుగుతుందని తక్షణమే మున్సిపల్, వైద్య ఆరోగ్యశాఖ వారు స్పందించి ప్రతి వార్డులో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వర్షపు నీరు వెళ్లేందుకు సరైన డ్రైనేజీ ఏర్పాటు చేయాలని, దోమలు, ఈగలను




నియంత్రించేందుకు తక్షణమే ఫాగింగ్, బ్లీచింగ్ పౌడర్, వంటి మంత్రులను పిచికారి చేసి విష జ్వరాలు ప్రబలకుండా సీజనల్ వ్యాధుల పట్ల అధికారుల ప్రముత్తంగా ఉండాలని డిమాండ్ చేశారు స్పందించిన మున్సిపల్ కమిషనర్ హరి ప్రసాద్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని తక్షణమే చర్యలు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఉదయ్, ప్రదీప్, మధు, రవి, శ్రీమన్నారాయణ, దేవరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సంస్కరణలే శరణ్యం !

**ఆగస్టు 11ఆంధ్ర ప్రగతి:** దేశంలో ఎన్నికల సంస్కరణలకు ఇదే సమయం. దీనిపై ప్రస్తుత సమావేశాల్లో దీనిపై చర్చ జరగాలి. అవసరమైతే రాజ్యాంగ సవరణ జరగాలి. ఒక్క దొంగ ఓట్ల గురించే చర్చ కాదు..అనేక విషయాలపై చర్చ జరగాలి. ఏకపక్షంగా కొందరే దేశాన్ని పాలించే దౌర్భాగ్య వ్యవస్థ నుంచి భారత్ బయటపడాలి. ఇందుకోసం అవసరమైన చర్చ జరగాలి. సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. ప్రధానంగా కొందరే పార్లమెంట్‌కు వరుసగా ఎన్నికయ్యే దుర్విధానం పోవాలి. అలాగే ఒక్కరు రెండుసార్ల కటే ఎక్కువగా పార్లమెంట్, అసెంబ్లీలకు ఎన్నిక కాకుండా కఠిన నిబంధనలు విధించాలి. ప్రధాని, మంత్రులుగా రెండు పర్యాయాలకంటే ఎక్కువ ఉండకుండా నిబంధనలు విధించుకోవాలి. శాసనమండళ్లతో పెద్దగా లాభం లేదు. దీనిపై చర్చ జరగాలి. వీటిని రద్దు చేసుకోవడం మంచిది. రాజకీయ వ్యవస్థల కారణంగా ప్రజలు పన్నులతో కడుతున్న డబ్బులు దుబారా అవుతున్నాయి. రాజకీయ నేతల విలాసాలకు డబ్బులు వృధా చేస్తున్నారు. అలాగే ఎంపిలు, ఎమ్మెల్యేలకు జీతభత్యాలు, పెన్షన్లు తొలగించాలి. ఒక్కొక్కరు రెండు పెన్షన్లు పొందడాన్ని తక్షణమే రద్దు చేయాలి. ఎంపిటిసిలు, జడ్పిటిసిల వ్యవస్థను రద్దు చేయాలి. వీటితో పాటు గవర్నర్ వ్యవస్థను కూడా రద్దు చేయాలి. ఇకపోతే ప్రతస్తు బీహార్ ఓట్ల సవసరణపై విపక్షాలు రచ్చ చేస్తున్నాయి. దీంతో సభాసమయం వృధా అవుతోంది. వీటికి చిత్తశుద్ది ఉంటే ఈ అంశంపై ఏదో ఒక రూపంలో చర్చకు అవకాశం ఉంది. అలా కాకుండా సభలో లొల్లి చేసి గందరగోళం సృష్టించే ప్రయత్నాలు మానుకోవాలి. ఇకపోతే ఓట్ల నమోదు అన్నది శాస్త్రీతయంగా ఉండాలి. ఆధార్ తరహాలో పర్మినెంట్ కార్డు నంబర్ కేటాయించేలా చర్యలు తీసుకోవాలి. ఆధార తరహాలో మార్పులు, చేర్పులకు కూడా అవకాశం ఉండాలి. అడ్రస్ మార్చాలనుకున్నా సులువుగా ఆన్‌లైన్‌లో చేసుకునేలా ఉండాలి. ఓటర్లు ఎక్కడికైనా మార్పు చేసుకునే వీలుండాలి. అలాగే చనిపోయిన వారి వివరాలు గ్రామస్థాయిలో సిబ్బంది ఎప్పటికప్పుడు నమోదు చేసి, తొలంగించే వెసలు బాటు కలిగి ఉండాలి. లేదా ఇసికి సమాచారం ఇవ్వగలగాలి. నిజానికి ఇవన్నీ ప్రధాన సమస్యలు ఉండగా కేవలం బీహార్‌లో ఓటర్ల నవీకరణపైనే కేవలం ఆందోళన చెందడం సరికాదు. ఈ క్రమంలో పార్లమెంట్ ఉభయ సభల్లో గత పక్షం రోజులగా బీహార్ ఓటర్ల నమోదుపై ఆందోళన కారణంగా పార్లమెంట్ ఉభయ సభలు పెద్దగా కార్యకలాపాలు సాగించలేక పోతున్నాయి. దేశంలోని 4,130కుపైగా ఉన్న అసెంబ్లీ స్థానాల్లో కర్నాటకలోని ఒక్క మహదేవపుర అసెంబ్లీ స్థానంలో చోటు చేసుకున్న ఓటర్ల జాబితా అక్రమాలను చూసిన తర్వాత..మన ఓటరు జాబితాలు తప్పుల తడకలా? లేక దొంగ ఓటర్ల పనా అన్న అనుమానాలు వచ్చి నప్పుడు పారదర్శకంగా పరిశీలించుకునే అవకాశం ఇవ్వాలి. నిజంగానే దొంగ ఓట్లు, దొంగఓట్లు వేయడం వంటివన్నీ అరికట్టాలి. ఇదంతా పటిష్ట వ్యవస్తతో మాత్రమే సాధ్యం. అవన్నీ దొంగ ఓట్లే అని ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలపై విచారణ జరపడంలో సందేహం ఉండాల్సిన పనిలేదు. ప్రభుత్వంతో పాటు ఎన్నికల వ్యవస్థను పర్యవేక్షిస్తున్న రాజ్యాంగబద్ధసంస్థ ఎన్నికల సంఘం కూడా ఇలాంటి వాటికిఒ జవాబుదారీగా ఉండాలి. అయితే ఇప్పుడున్న వ్యవస్థలో దొంగోట్ల నమోదు, దంగ ఓట్లు వేయించు కోవడంలో రాజకీయ పార్టీలు ఆరితేరాయి. ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఓటర్ నమోదు ప్రక్రియ పారదర్శకంగా సాగాలి. అలాకాకుండా దొంగ పేర్లు, దొంగ ఓట్లు నమోదు చేయడం వంటివన్నీ చూస్తున్నాం. పోలింగ్ బూతుల ఆక్రమణ, రిగ్గింగ్ వంటి దుర్మార్గాలను చూస్తున్నాం. ఇవన్నీ పోవాలంటే సమగ్ర చట్టాలు రావాలి. అందుకే సమగ్ర ఎన్నికల వ్యవస్థ లేకుండా ఇప్పుడున్న రీతిలో ముందుకు సాగలేం. దొంగ ఓట్లను నమోదు చేయించడం, వేయించడం అన్నది రాజకీయ పార్టీలు అవలంబిస్తూ వస్తున్న దుర్మార్గపు చర్యలగానే చూడాలి. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి రాజ్యాంగ వ్యవస్థలను తమ గుప్పిట్లో పెట్టుకున్న రాజకీయ పార్టీలు ప్రజలు వెర్రిబాగులను చేసి అధికారం చెలాయిస్తున్నాయి. ఎన్నికల కమిషన్ ఎన్నికల నిర్వహణలో ఉన్న సర్వ స్వతంత్రత కలిగిన సంస్థగా ఎంత బలమైనదో టీఎన్ శేషన్ వంటి అధికారులు నిరూపించారు. 1951 మొదటి ఎన్నికల నుంచి ఇప్పటివరకూ ఎన్నో సంస్కరణలు జరిగాయి. 1989లో ఓటు హక్కును 18 ఏండ్లు నిండినవారికి ఇవ్వడం మొదలు 1990లో ఓటరు గుర్తింపు కార్డుల పరిచయం, 2009లో ఈవీఎం మిషన్ల ప్రవేశం, 2019లో వీవీ స్లిప్పులు వంటివి జరిగాయి. చీఫ్ ఎన్నికల కమిషనర్, ఇద్దరు కమిషనర్లను ప్రధాని, ప్రతిపక్షనేత, చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియాతో కూడిన కమిటీ ఎన్నుకునేది. కానీ, మోదీ ప్రభుత్వం 2023లో సీజేఐ స్థానంలో కేబినెట్ మంత్రిని తీసుకొచ్చింది. అయితే ఇవన్నీ పోయి పార్దర్శక విధానాం రావాలంటే మన వ్యవస్థలో ఉన్న లోపాలను సంస్కరించాలి. ఇప్పుడు దొంగ ఓట్ల ఆరోపణలు చేస్తున్నవారే ఎన్నికల సంస్కరణ గురించి మాట్లాడడం లేదు. నకిలీ చిరునామాలతో, ఫొటోలతో, ఆధార్‌తో ఓటుహక్కును ఎలా పొందగలుగుతున్నారన్నదే ప్రశ్న. దీనికి రాజకీయ పార్టీలే సమాధానం చెప్పాలి. ఇలా ఓటర్ల జాబితాలన్నీ తప్పులతడకలుగా మారితే, ప్రజాతీర్పులకు ఉన్న విలువేమిటి అనే నైతిక ప్రశ్న ఉదయిస్తోంది. జవాబుదారీగా ఉండాల్సింది మన ఎన్నికల సంఘమే కాబట్టి, వారు స్వతంత్రంగా పనిచేసేలా చట్టాలను పక్కాగా రూపొందించాలి. సమగ్ర ఎన్నికల సంఘాన్ని నియిమించడంతో పాటు, సంస్కరణలు చేపడితే తప్ప దేశంలో ప్రజాస్వామ్యం అన్నది మనుగడ సాగించలేదు.



# కృష్ణా పరివాహకంలో భారీ వర్షాలు

## జలకళ సంతరించుకున్న ప్రాజెక్టులు



**హైదరాబాద్,ఆగస్టు 11ఆంధ్ర ప్రగతి:** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో కృష్ణా పరీవాహక ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. జూరాల, సుంకేసుల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు క్రమంగా వరద నీరు పెరుగుతోంది. శ్రీశైలం ఇన్‌ఫ్లో 1,99,714 క్యూసెక్కులు కాగా.. ఔట్ ఎ÷-లో 1,00,800 క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 35 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ఎడమగట్టు- విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు- విద్యుత్ కేంద్రం నుంచి 30,485 క్యూసెక్కుల నీరు విడుదల అవుతోంది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 881.20 అడుగుల నీటిమట్టం ఉంది. పూర్తి నీటినిల్వ సామర్థం 215.80 టీ-ఎంసీలకు గానూ..
ప్రస్తుతం 194.30 టీఎంసీల నీరు ఉంది. మరోవైపు నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండను తలపిస్తోంది. శ్రీశైలం నుంచి సాగర్‌కు వరద ప్రభావం పెరిగింది. దీంతో 8 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 64,465 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్‌కు 65,800 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా.. 1,10,483 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి, ప్రస్తుత నీటి మట్టాలు 590 అడుగులుగా ఉన్నాయి. సాగర్ పూర్తి నీటి నిల్వ సామర్థం 312.04 టీఎంసీలు కాగా, ప్రస్తుతం అంతే స్థాయిలో నీరు నిల్వ ఉంది. తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో జలాశయాలకు భారీగా వరద నీరు చేరుకుంది. వరద చేరుకోవడంతో పలు ప్రాజెక్టల గేట్లు- తెరిచారు. నాగార్జునసాగర్, హిమాయత్ సాగర్, శ్రీరాంసాగర్, మూసీ ప్రాజెక్టు, జూరాల ప్రాజెక్టు, తుంగభద్ర డ్యామ్, శ్రీశైలం జలాశయాల్లో భారీగా వరద ప్రవహిస్తోంది. ఈ జలాశయాల దగ్గర ప్రస్తుత నీటి పరిస్థితి ఇలా ఉంది. హిమాయత్ సాగర్‌కు వరద నీరు మళ్లీ పెరిగింది. ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు హిమాయత్ సాగర్‌కు ఇన్‌ఫ్లో పెరిగింది. వరద నీరు పెరగడంతో రెండో గేట్‌ను మూడు ఫీట్ల మేర ఎత్తారు. ఇప్పటి వరకు ఒక్క గేటు- మాత్రమే అధికారులు తెరిచి నీటిని విడుదల చేశారు. హుస్సేన్ సాగర్ డేంజర్ బెల్స్ మోగిస్తుండటంతో ప్రమాదకరస్థాయిలో హుస్సేన్ సాగర్‌కు భారీగా వరద నీరు చేరుకుంది. హుస్సేన్ సాగర్ నీటి మట్టం ఫుల్ ట్యాంక్ లెవెల్ దాటింది. ఎగువ ప్రాంతాల నుంచి హుస్సేన్ సాగర్‌కు వరద పోటెత్తుతోంది. బంజారాహిల్స్, బుల్కాపూర్, పికెట్, కూకట్‌పల్లి నాలాల నుంచి హుస్సేన్ సాగర్‌లోకి వరద వస్తోంది. తూముల ద్వారా హుస్సేన్ సాగర్ నుంచి నీటిని అధికారులు మూసీలోకి వదులుతున్నారు. దీంతో మూసీ పరివాహక ప్రాంత ప్రజలను జీవహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తం చేశారు. తిరిగి క్ష సర్వీస్ రోడ్డును అధికారులు మూసివేశారు. వరద ప్రవాహంతో రాజేంద్రనగర్, హిమాయత్ సాగర్ వైపు రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. మూసీ పరీవాహక ప్రాంతవాసులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

# ఎంపిలకు మరో కొత్త నివాస సముదాయం

## కొత్త సముదాయాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ





**న్యూఢిల్లీ,ఆగస్టు 11ఆంధ్ర ప్రగతి::** ఢిల్లీలో నూతనంగా నిర్మించిన ఎంపీల నివాస సముదాయాన్ని ప్రధాని మోడీ ప్రారంభించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో కలిసి మోడీ ఎంపీల ఫ్లాట్లు- ప్రారంభించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. ఇకపై ఎంపీల కొత్త నివాసాల్లో ఎటువంటి సమస్యలు ఎదుర్కోరని.. పనిపై ఎక్కువ దృష్టి పెడతారని చెప్పారు. అద్దె భవనాల నుంచి పని చేసే మంత్రిత్వ శాఖల అద్దె ఏటా రూ.1,500 కోట్లు- ఖర్చు అవుతుందని చెప్పారు. అలాగే ఎంపీలకు కూడా సరైన నివాసాలు లేకపోవడంతో ప్రభుత్వ ఖర్చులు కూడా చాలా ఎక్కువగా అవుతున్నాయని వెల్లడించారు. నివాసాల కొరత ఉండడంతో 2014 నుంచి 2024 వరకు దాదాపు 350 మంది ఎంపీలకు కొత్త నివాసాలు నిర్మించినట్లు- తెలిపారు. తాజాగా నిర్మించిన బహుళ అంతస్తుల భవనంలో 184 మందికి పైగా ఎంపీలు కలిసి నివాసం ఉండొచ్చని చెప్పారు. ఢిల్లీలోని బాబా ఖరక్ సింగ్ మార్గ్‌లో కొత్త నివాస సముదాయాన్ని నిర్మించారు. -టైప్- ÷ఎఒఒలో భాగంగా 184 ఫ్లాట్లతో బహుళ అంతస్తులతో ఈ నిర్మాణం చేపట్టారు. సోమవారం ఈ నివాసాన్ని ప్రారంభించే ముందు ప్రాంగణంలో సింధూర మొక్కను మోడీ నాటారు. అనంతరం కార్మికులతో సంభాషించారు. ప్రతీ ఫ్లాట్ చాలా విశాలంగా నిర్మించినట్లు తెలుస్తోంది.ఈ భవనం అల్యూమినియం షట్టరింగ్‌తో కూడిన మోనోలిథిక్ కాంక్రీటును ఉపయోగించి నిర్మించారు.

# భారీ వర్ష సూచన

## పిడుగులతో కూడిన వర్షం పడే ఛాన్స్

**అమరావతి,ఆగస్టు 11ఆంధ్ర ప్రగతి:** ప్రస్తుతం దక్షిణ కోస్తాంధ్రపై ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఈ కారణంగా సోమవారం, మంగళవారం రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో పిడుగులతో పాటు- తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు- అధికారులు తెలిపారు. చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, పాత హోర్డింగ్స్, విద్యుత్ స్తంభాల దగ్గర ప్రజలెవ్వరూ నిలబడకూడదని ప్రజలకు సూచించారు. పిడుగులు పడే ప్రమాదం ఉన్న కారణంగా రైతులు పొలాల్లో పనులు చేసే సమయంలో, పశువులను మేపే వేళలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. తాజా వాతావరణ అంచనాల ప్రకారం ... బుధవారం నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో బుధ, గురువారాల్లో దక్షిణ కోస్తాంధ్రలో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- సూచించింది. అల్పపీడనం బలపడితే గాలుల వేగం పెరిగి, సముద్రం ఆందోళనకర స్థితిలోకి మారవచ్చని హెచ్చరిక జారీ చేసింది. ఈ నేపథ్యంలో తీరప్రాంత మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సలహా ఇచ్చింది. ఈ వర్షాల ప్రభావం ముఖ్యంగా నెల్లూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, బాపట్ల, తెనాలి, ఓంగోలు, విశాఖపట్టణం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో ఎక్కువగా ఉంటుందని అంచనా వేసింది.మరోవైపు.. నంద్యాల జిల్లాలోని మిడ్తూర్‌లో భారీ వర్షం కురిసింది. ఉధృతంగా వాగు ప్రవహిస్తోంది. నందికొట్కూరు నుంచి నంద్యాలకు మధ్య వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. శ్రీశైలం జలాశయానికి భారీ వరద కొనసాగుతోంది. కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాలల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది.

# సివిల్స్ ప్రిపేర్ అవుతున్న వారికి అండ

## రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం ద్వారా సాయం

### మెయిన్స్‌కు ఎంపికైన వారికి లక్ష చెక్కు అందించిన భట్టి




**హైదరాబాద్ ఆగస్టు 11ఆంధ్ర ప్రగతి:** సివిల్స్‌కు సన్నద్ధమయ్యే వారికి ఎంతో కొంత సాయం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం కింద సివిల్స్-2025లో మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులకు రూ.లక్ష చెక్కులను మంత్రి కోమటిరెడ్డితో కలిసి ఆయన పంపిణీ చేశారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్-2024 విజేతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం ద్వారా అభ్యర్థులకు సాయం అందిస్తామన్నారు. ఈ పథకాన్ని విజయవంతంగా రెండో సంవత్సరం అమలుచేస్తున్నామన్నారు. సివిల్స్ అభ్యర్థులు పరీక్షలకు సిద్ధమయ్యేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలా సాయం అందించడానికి సిద్ధంగా ఉందని చెప్పారు.ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదని, సమాజానికి అందించే ఓ బాధ్యత అనిభట్టి విక్రమార్క అన్నారు. మానవ వనరులు అత్యంత బలమైన పెట్టుబడి అని, మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి ఉపయోగపడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన అని తెలిపారు. గతేడాది అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారని, 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలన్నారు. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుందని పేర్కొన్నారు. నిస్సహాయకులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలని డిప్యూటీ- సీఎం భట్టి సూచించారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్-2024 విజేతలకు సన్మాన కార్యక్రమం జరిగింది. మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి ఉపయోగ పడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన. సివిల్స్‌కి ప్రిపేర్ అవుతున్న వాళ్లకు ఎంతో కొంత సాయం అందించాలని మేం ప్రయత్నం చేస్తున్నాం. మొత్తం సాయం కాకపోయినా.. కొంత మీకు అండగా ఉండాలని అభయ హస్తం ఇస్తున్నాం. మెయిన్స్‌కు వెళ్తున్న వారికి లక్ష సాయం చేస్తున్నాం, కొంత కొచింగ్‌కి ఉపయోగ పడుతుందని ప్రభుత్వ ఆలోచన. లాస్ట్ ఇయర్ అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారు. 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలి. సివిల్ సర్వెంట్‌ల సమావేశాల్లో కొందరు ఐఏఎస్‌లను రోల్ మోడల్‌గా చెప్తారు. మాధవరావు, ఎస్ఆర్ శంకరన్ లాంటి వాళ్లను ఇప్పటికీ గుర్తు పెట్టుకుంటాం. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుంది. ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదు.. సమాజానికి అందించే బాధ్యత. నిస్సహాయకులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టు-కోవాలి. అప్పుడే ప్రభుత్వ లక్ష్యాలు సక్సెస్ అవుతాయి. మాకు ఎంత చేయాలి అని ఉన్నా.. ఐఏఎస్‌లలో నిబద్ధత లేకుంటే లక్ష్యం చేరుకోలేం. శంకరన్ లాంటి వాళ్లు సంక్షేమ శాఖల్లో పని చేశారు. మిషన్ లాగ పని చేస్తే.. ప్రజలు కూడా మిషన్ లాగే మర్చిపోతారు. సవాళ్లను అధిగమించి లక్ష్యం సాధించండని డిప్యూటీ- సీఎం భట్టి సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్ నుంచి.. ఇవాళ సివిల్స్‌కి వెళ్లే వారి వరకు అందరికీ ప్రభుత్వం సహకారం అందిస్తున్నాం. 55 యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మాణ కి ఇప్పటికే టెండర్లు పిలిచాము. రైతు కొడుకు రైతే అవుతున్నాడు. మేము ఐదేళ్లు.. పదేళ్లు పదవుల్లో ఉంటాం. సివిల్స్ సాధించి మీరు ప్రజల సేవలో ఉండండి. కాన్ఫిడెన్స్‌తో సివిల్స్ ప్రిపేర్ అవ్వాలి. డిల్లీలో నా క్వార్టర్స్‌ను చదువుకునే వారికే ఇచ్చా. నా క్వార్టర్స్‌లో ఉండి చదువుకున్న ఇద్దరు ఇప్పుడు నా జిల్లాలోనే సర్వీసులో ఉన్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు.

# వాతావరణ శాఖ హెచ్చరికలు

## అధికారులతో సమీక్షించిన హోంమంత్రి అనిత



**అమరావతి,ఆఆగస్టు 11ఆంధ్ర ప్రగతి:):** వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ... సోమవారం ఉదయం జిల్లాల కలెక్టర్లు, విపత్తు నిర్వహణశాఖ అధికారులతో హోం మంత్రి అనిత సమావేశం నిర్వహించారు. అన్ని ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కువగా నష్టం జరగనున్న ప్రాంతాలను ముందే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రమాదకర హాట్‌స్పాట్ల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు- చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. తాజా పరిస్థితులపై తనకు ఎప్పటికప్పుడు నివేదించాలని అధికారులను మంత్రి అనిత కోరారు. అన్ని ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కువగా నష్టం జరగనున్న ప్రాంతాలను ముందే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.

# వైభవ్ సూర్యవంశీపై బీసీసీఐ ఫోకస్!




భారత్‌లోని అత్యంత ప్రతిభావంతులైన యువ బ్యాటర్లలో ఒకడైన వైభవ్ సూర్యవంశీ ప్రస్తుతం బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో ఆస్ట్రేలియా పర్యటన కోసం ప్రత్యేక శిక్షణ పొందుతున్నాడు. ఈ 14 ఏళ్ల యువ సంచలనం ఇప్పటికే తన ప్రతిభతో క్రీడా ప్రపంచంలో ప్రకంపనలు సృష్టించాడు. ఇంగ్లండ్ నుంచి తిరిగి వచ్చిన వెంటనే రాజస్థాన్ రాయల్స్‌తో ప్రత్యేక ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొన్నాడు. అక్కడి నుంచి నేరుగా నేషనల్ క్రికెట్ అకాడమీ కి వెళ్లిన వైభవ్ సూర్యవంశీ కోసం ఒక ప్రత్యేక శిక్షణ షెడ్యూల్‌ను రూపొందించారు. దీనిలో ముఖ్యంగా టెక్నికల్ డ్రిల్స్, మ్యాచ్ పరిస్థితులపై దృష్టి సారించే విధంగా శిక్షణ ఇచ్చారు. ఈ నేపథ్యంలో వైభవ్ సూర్యవంశీ చిన్ననాటి కోచ్ మనీష్ ఓఝూ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం కేవలం ఆస్ట్రేలియా పర్యటన కోసం కాదని.. భవిష్యత్తు కోసమని చెప్పారు. భారత క్రికెట్ భవిష్యత్ కోసం బీసీసీఐ తీసుకున్న వ్యూహాత్మక నిర్ణమయని తెలిపారు. "సీనియర్ ఆటగాళ్లు రిటైర్ అవుతున్నందున వారి స్థానాన్ని భర్తీ చేయడానికి యువ ఆటగాళ్లను సిద్ధం చేయాలి. ఈ శిక్షణ ఆ ప్రక్రియలో భాగమే. మేము ఒక్కొక్కరిని ఎంపిక చేసి, అంతర్జాతీయ క్రికెట్‌కు అవసరమైన అన్ని నైపుణ్యాలలో వారిని నిష్ణాతులను చేస్తాం." అని మనీష్ ఓఝూ వివరించారు."వైభవ్ సూర్యవంశీ దూకుడుగా ఆడే బ్యాటింగ్ శైలి టీ20, వన్డే క్రికెట్లలో మంచి విజయాన్ని తెచ్చిపెట్టింది. ఐపీఎల్, అండర్-19, విజయ్ హజారే టోర్నమెంట్లలో ఈ ప్రతిభను చూశాం. అయితే టెస్ట్ ఫార్మాట్‌లో వైభవ్ ప్రదర్శనలో స్థిరత్వం ఇంకా పెరగాలి" అని మనీష్ ఓఝూ అభిప్రాయపడ్డారు. "వైభవ్ బలహీనత ఏంటంటే, తెల్ల బంతి క్రికెట్‌తో పోలిస్తే టెస్ట్ ఫార్మాట్‌లో అతని ప్రదర్శన స్థాయి తగ్గుతుంది. మా లక్ష్యం ఆ స్థిరత్వాన్ని మెరుగుపరచడమే. అతను 10 ఇన్నింగ్స్‌లు ఆడితే, కనీసం 7-8 ఇన్నింగ్స్‌లు ప్రభావవంతంగా ఉండాలి" అని మనీష్ ఓఝూ అన్నారు. ఈ శిక్షణలో వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్‌తో పాటు అతని ఫిట్‌నెస్, ఫీల్డింగ్, ఇతర అంశాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ఇంకా టీనేజ్‌లో ఉన్న వైభవ్ సూర్యవంశీ ఒక కీలక దశలో ఉన్నాడు. సహజమైన టాలెంట్ ఇప్పటికే వైభవ్ సూర్యవంశీని నిలబెడుతోంది. కానీ పూర్తి స్థాయి అంతర్జాతీయ ఆటగాడికి ఎదగడానికి ఇంకా చాలా దూరం ప్రయాణించాలి. బెంగళూరులోని ఈ శిక్షణ శిబిరం దాదాపు ఒక వారం పాటు కొనసాగుతుంది. ఆ తర్వాత వైభవ్ ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లే జట్టుతో కలిసి ప్రాక్టీస్ చేస్తాడు.

# ఆసియా కప్‌కు కీలక ప్లేయర్లు దూరం



క్రికెట్ అభిమానులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఆసియా కప్ 2025 కోసం భారత జట్టులో ఎవరు ఉంటారనేది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది. ఒకపక్క టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ గాయం నుంచి కోలుకుంటున్నారు. ఇప్పుడు టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఫిట్‌నెస్ గురించి ఒక కీలకమైన అప్‌డేట్ వచ్చింది. టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం.. ఆసియా కప్ జట్టు ఎంపికకు ముందు హార్దిక్ పాండ్యా ఫిట్‌నెస్ టెస్టులో పాల్గొనాల్సి ఉంది. ఒకవేళ అతను ఫిట్‌గా లేకపోతే, టీమిండియాకు అది పెద్ద ఎదురుదెబ్బే. భారత వైట్‌బాల్ క్రికెట్ జట్టుకు హార్దిక్ పాండ్యా ఒక స్ట్రాంగ్ ఆల్ రౌండర్. అతను 2024 టీ20 వరల్డ్ కప్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. అయితే, అతని ఫిట్‌నెస్ ఇప్పుడు ఆసియా కప్ 2025కు ముందు ప్రశ్నార్థకంగా మారింది. జూలై మధ్య నుంచి ముంబైలో హార్దిక్ కఠినంగా ప్రాక్టీస్ చేస్తున్నప్పటికీ, ఆసియా కప్ జట్టులో స్థానం దక్కించుకోవాలంటే తప్పనిసరిగా ఫిట్‌నెస్ టెస్ట్ పాస్ అవ్వాలి. హార్దిక్ పాండ్యా కంటే ముందు, మరో స్టార్ ఆటగాడు శ్రేయస్ అయ్యర్ జూలై 28-29 మధ్య ఫిట్‌నెస్ టెస్టులో పాల్గొన్నాడు. అతను ఫిట్‌గా ఉన్నట్లు ప్రకటన వచ్చింది. దీంతో ఆసియా కప్ జట్టులో అతని స్థానం దాదాపు ఖాయం అయినట్లు తెలుస్తోంది. అయ్యర్ కెప్టెన్సీలో కోల్‌కతా నైట్ రైడర్స్ ఐపీఎల్ 2024 టైటిల్ గెలిచింది. అలాగే, ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్‌కు చేర్చాడు. 2023 డిసెంబర్ తర్వాత అయ్యర్ భారత్ తరపున ఒక్క టీ20 మ్యాచ్ కూడా ఆడలేదు. అయితే, ఛాంపియన్స్ ట్రోఫీలో అతను అత్యధికంగా 243 పరుగులు చేసి అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. భారత టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా హెర్నియా సర్జరీ తర్వాత కోలుకుంటున్నారు. ఆసియా కప్‌లో ఆడటంపై ఇంకా స్పష్టత రాలేదు. అయితే, అతను సోషల్ మీడియా పోస్టుల ద్వారా ఆసియా కప్‌లో ఆడేందుకు సిద్ధంగా ఉన్నట్లు సూచనలు ఇచ్చారు. నివేదికల ప్రకారం, సూర్యకుమార్ యాదవ్‌కు నేషనల్ క్రికెట్ అకాడమీలో మరో వారం పాటు ప్రాక్టీస్ చేయాల్సి ఉంది. అక్కడ ఫిజియో, మెడికల్ టీమ్ అతని ఫిట్‌నెస్‌ను పర్యవేక్షిస్తాయి.

# క్రికెట్ చరిత్రలో చెక్కుచెదరని 5 రికార్డులు

ప్రతి సంవత్సరం క్రికెట్‌లో కొత్త రికార్డులు నమోదవుతూనే ఉంటాయి, కానీ కొన్ని రికార్డులు బద్దలు కొట్టడం దాదాపు అసాధ్యం అని చెప్పవచ్చు. అందులో సచిన్ టెండూల్కర్ 100 సెంచరీల రికార్డు కూడా ఒకటి. కోహ్లీ సచిన్ శత సెంచరీల రికార్డును ఈజీగా బద్దలుకొడతారని అన్నారు. కానీ అంత తేలికకాదని తేలిపోయింది. సర్ డాన్ బ్రాడ్‌మన్ టెస్ట్ క్రికెట్‌లో అద్భుత బ్యాటింగ్ సగటు కలిగి ఉన్నారు. క్రికెట్ దేవుడిగా పేరుగాంచిన భారత మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ తన కెరీర్‌లో 100 సెంచరీలు సాధించాడు. ఇది దాదాపు ప్రతి క్రికెటర్ కలలుగనే రికార్డు.. కానీ ఈ రికార్డ్ బద్దలు కొట్టడం దాదాపు అసాధ్యం. 70, 80 సెంచరీలు చేయడం సాధ్యమే కానీ, వంద శతకాలు అంటే ఆ స్థాయిలో రిటైర్మెంట్ వరకు ఆడక తప్పదు. ఆస్ట్రేలియా దిగ్గజ బ్యాటర్ సర్ డాన్ బ్రాడ్‌మన్ పేరు మీద ఏ బ్యాట్స్‌మన్ కూడా చేరుకోలేని ఒక రికార్డు ఉంది. బ్రాడ్‌మన్ 52 టెస్ట్ మ్యాచ్‌లలో 99.94 సగటుతో 6996 పరుగులు చేశాడు. 60 సగటు కొనసాగించడమే కష్టమవుతోంది. ఇక 70 అనే బ్యాటింగ్ సగటునే ఊహించలేం. ఒకే వన్డే మ్యాచ్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసిన రికార్డు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ పేరిట ఉంది. రోహిత్ శర్మ 2014లో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో 264 పరుగులు సాధించాడు. హిట్ మ్యాన్ రోహిత్ శర్మ చేసిన ఈ రికార్డును కూడా ఎవరైనా బద్దలు కొట్టడం అంత సులభం కాదు. కెరీర్ మొత్తంలో ఓ వన్డేలో ఎవరైనా రోహిత్ చేసిన ఈ స్కోరును దాటినా.. వన్డేల్లో 3 డబుల్ సెంచరీలను చేయడం కూడా దాదాపు అసాధ్యం. ఇంగ్లండ్ ఆఫ్ స్పిన్ బౌలర్ జిమ్ లేకర్ ఒక టెస్ట్ మ్యాచ్ లో ఏకంగా 19 వికెట్లు తీశారు. 1956లో ఒక టెస్ట్‌లో 69 సంవత్సరాల కిందట 19 వికెట్లు తీశాడు. ఈ రికార్డు నేటికీ బద్దలు కాలేదు. ఇది దాదాపు అసాధ్యం అని క్రికెట్ ఫ్యాన్స్ సైతం చెప్పేస్తారు. కానీ ఓ ఇన్నింగ్స్ లో 10 వికెట్లు మాత్రం అనిల్ కుంబ్లే లాంటి బౌలర్ చేసి చూపించాడు. శ్రీలంక గొప్ప బౌలర్ ముత్తయ్య మురళీధరన్ అంతర్జాతీయ క్రికెట్‌లో మేటి బౌలర్. స్పిన్ మాంత్రికుడు ముత్తయ్య మురళీధరన్ అంతర్జాతీయ క్రికెట్‌లో ఏకంగా 1347 వికెట్లు తీశాడు. ఇందులో టెస్టుల్లోనే 800 వికెట్లు, వన్డేల్లో 534 వికెట్లు, టీ20ల్లో 13 వికెట్లు తీశాడు. దిగ్గజ బౌలర్ మురళీధరన్ వికెట్ల రికార్డును బద్దలు కొట్టడం కూడా దాదాపు అసాధ్యం అని చెప్పవచ్చు. దాదాపు 15 ఏళ్లకు పైగా క్రికెట్ ఆడితే.. ఏ గాయాలు లేకుండా అన్ని ఫార్మాట్లలో కొనసాగితే మాత్రం ఈ రికార్డుకు సమీపానికి రావచ్చు.



# కోహ్లీ, రోహిత్ వన్డేలకు వీడ్కోలు పలుకుతారా?




టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ఆస్ట్రేలియా టూర్ తర్వాత రిటైర్ అవుతారా? ప్రస్తుతం భారత క్రికెట్ అభిమానులు నోట వినిపిస్తున్న మాట ఇది. అక్టోబర్ నెలలో ఆస్ట్రేలియాతో జరిగే 3 %ాణ×% మ్యాచ్‌ల సిరీస్ తరువాత కోహ్లీ, రోహిత్ రిటైర్ అవుతారనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. దేశ వ్యాప్తంగా ఓ రిపోర్ట్ ప్రకారం కోహ్లీ, రోహిత్ శర్మ ఇదే ఏడాది వన్డేల నుంచి సైతం రిటైర్ కానున్నారు. వన్డే ప్రపంచ కప్ వరకు సైతం వారు కొనసాగరు. ఈ మొత్తం వ్యవహారంపై %దీజజ×% స్పందించింది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ %ాణ×% రిటైర్మెంట్ ఊహాగానాలు అంతర్జాతీయంగా వైరల్ అవుతున్నాయి. ఇద్దరు సీనియర్ క్రికెటర్లు ఆస్ట్రేలియా పర్యటన తర్వాత వన్డేలకు కూడా గుడ్ బై చెప్పవచ్చునని దైనిక్ జాగరణ్ నివేదికలో పేర్కొంది. ఇక అది మొదలుకుని గడిచిన 24 గంటల్లో ఈ అంశం హాట్ టాపిక్ అయింది. వీరిద్దరూ ఇప్పటికే %ు%20, టెస్ట్ ఫార్మాట్‌లకు రిటైర్మెంట్ ప్రకటించి కేవలం వన్డేల్లో కొనసాగుతున్నారు. కోహ్లీ, రోహిత్ శర్మలు భారత %ాణ×% జట్టు సెలక్షన్‌కు అందుబాటులో ఉండాలనుకుంటే, దేశవాళీ టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీలో ఆడాల్సి ఉంటుందని నివేదిక పేర్కొంది. న్యూస్ ఏజెన్సీ %ూ×% ప్రకారం, %దీజజ×% మేనేజ్‌మెంట్ ప్రస్తుతం విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల భవిష్యత్తు గురించి ఆలోచించడం లేదు. ప్రస్తుతం బీసీసీఐ దృష్టి సెప్టెంబర్‌లో జరిగే ఆసియా కప్ 2025, వచ్చే ఏడాది జరగనున్న %ు%20 ప్రపంచ కప్ నెగ్గడంపై ఉంది. భారత క్రికెట్ కంట్రోల్ బోర్డుకు కోహ్లీ, రోహిత్ రిటైర్మెంట్ పెద్ద ఆందోళన కలిగించే విషయం కాదు. '%దీజజ×% ఎప్పుడూ తొందరపాటు నిర్ణయాలు తీసుకోదు. ముఖ్యంగా రిటైర్ అయ్యే ఆటగాళ్ళు చాలా ఫేమస్ అయినప్పుడు, దేశానికి ఎంతో సేవ చేసిన వారు అయినప్పుడు మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తుంది. అక్టోబర్ 25న సిడ్నీలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లకు రిటైర్మెంట్ మ్యాచ్ ఆఫర్ ఇచ్చారని జరుగుతున్న ప్రచారంలో నిజం లేదు. ఆటగాళ్లు రిటైర్మెంట్ కావడం, కొత్త ఆటగాళ్లకు అవకాశాలు రావడం నిరంతరం జరిగే ప్రక్రియ. ఏ ఆటగాడు అయినా దేశానికి విజయాలు అందించాలనే లక్ష్యంతో జట్టులో కొనసాగుతారు.' రోహిత్, కోహ్లీ వన్డేలకు రిటైర్మెంట్ వార్తలపై బీసీసీఐ ప్రకారం.. "రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ తీసుకోవాలనుకుంటే, వారు టీ20, టెస్ట్ రిటైర్మెంట్ తీసుకునే ముందు చేసినట్లుగానే %దీజజ×%కి సమాచారం ఇస్తారు. కానీ బోర్డు ప్రస్తుతం వచ్చే ఏడాది జరగనున్న %ు%20 ప్రపంచ కప్, ఈ సెప్టెంబర్‌లో జరనున్న ఆసియా కప్‌లో విజేతగా నిలవడంపై ఫోకస్ చేసింది. బీసీసీఐ ఏ ఆటగాడిని రిటైర్ కావాలని సూచించదు. అది ఆటగాళ్ల వ్యక్తిగత నిర్ణయమే. ప్లేయర్ల ప్రదర్శణ ఆధారంగా ఆటగాళ్లు జట్టులో స్థానం దక్కించుకుంటారు" అని బీసీసీఐ పేర్కొన్నట్లు సమాచారం. అయితే టీమిండియాలో ఆడని సమయంలో ఆటగాళ్లు డొమెస్టిక్ మ్యాచ్‌లు ఆడుతూ ఉండాలని గతంలో బీసీసీఐ చేసిన వ్యాఖ్యలు వీరు పాటించాలా, లేదా అనే దానిపై మాత్రం బోర్డు స్పందించలేదు.

# యశ్ దయాల్ పై నిషేధం విధింపు



ఆర్సీబీ స్టార్ బౌలర్ యశ్ దయాల్‌ను ఇప్పుడు కష్టాలు చుట్టుముట్టాయి. ఐపీఎల్ 2025 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు ట్రోఫీ అందించడంలో కీలక పాత్ర పోషించిన యశ్ దయాల్ తన ఆటతో అందరినీ ఆకట్టుకున్నాడు. కానీ ఇప్పుడు యశ్ దయాల్ కెరీర్‌కు ముప్పు వాటిల్లే ప్రమాదం కనిపిస్తోంది. యశ్ దయాల్‌పై లైంగిక దాడి ఆరోపణలు రావడంతో ఒక కీలక లీగ్ నుంచి అతడిని నిషేధించారు. యశ్ దయాల్ తనపై వచ్చిన లైంగిక ఆరోపణల కారణంగా తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నాడు. ఈ ఆరోపణల నేపథ్యంలో అతడిని ఒక కీలక లీగ్ నుంచి నిషేధించారు. ఉత్తరప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్(%ఖూజాూ%) అతడిని రాబోయే యూపీ టీ20 లీగ్ నుంచి నిషేధించింది. యశ్ దయాల్‌పై 17 ఏళ్ల మైనర్ బాలికపై లైంగిక దాడి ఆరోపణలు రాగా.. యూపీసీఏ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో అతని క్రికెట్ కెరీర్ కు ప్రమాదం ఏర్పడింది. ఈ నిర్ణయం వల్ల యూపీ టీ20 లీగ్‌లో గోరఖ్‌పూర్ లయన్స్ జట్టు యశ్ దయాల్‌ను రూ. 7 లక్షలకు కొనుగోలు చేసినప్పటికీ, ఈ సీజన్‌లో అతను ఆడలేదు. యశ్ దయాళ్‌పై జైపూర్‌లోని సాంగనేర్ సదర్ పోలీస్ స్టేషన్‌లో మైనర్ బాలికపై లైంగిక దాడి కేసు నమోదైంది. ఈ కేసులో రాజస్థాన్ హైకోర్టు నుంచి అతనికి ఎలాంటి ఉపశమనం లభించలేదు. ఇది మైనర్‌కు సంబంధించిన కేసు కాబట్టి, అతని అరెస్టుపై స్టే ఇవ్వడానికి కోర్టు నిరాకరించింది. ఈ కేసు తదుపరి విచారణ ఆగస్టు 22న జరగనుంది. కోర్టు నుండి ఉపశమనం లభించకపోవడంతో యశ్ అరెస్టుకు అవకాశాలు పెరిగాయి. వాస్తవానికి యశ్ దయాల్‌పై లైంగిక వేధింపులు రావడం ఇది రెండోసారి. గతంలో ఘజియాబాద్‌కు చెందిన ఒక మహిళను వివాహం చేసుకుంటానని నమ్మించి లైంగికంగా వేధించాడని ఆరోపణలు వచ్చాయి. ఇదిలా ఉండగా.. యశ్ దయాల్ ఇటీవల ఐపీఎల్ 2025ల ఆర్సీబీ తరఫున మంచి ప్రదర్శన చేసి 15 మ్యాచ్‌లలో 13 వికెట్లు పడగొట్టి జట్టు టైటిల్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. అయితే యశ్ దయాల్‌పై వచ్చిన ఈ తీవ్రమైన ఆరోపణల కారణంగా అతని భవిష్యత్తు ప్రస్తుతం అనిశ్చితిలో ఉంది.

# రిస్క్ తీసుకుని రజనీ సినిమా చూశాను

## ప్రముఖ క్రికెటర్ సంజు శాంసన్

తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన కొత్త సినిమా 'కూలి' ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా టికెట్ బుకింగ్స్ జోరుగా సాగుతున్నాయి. చెన్నైతో సహా పలు నగరాల్లో మొదటి రోజు టికెట్లు ఇప్పటికే అమ్ముడయ్యాయి. తమిళనాడులో తెల్లవారుజామున ప్రదర్శనలపై నిషేధం ఉన్నందున చాలా మంది అభిమానులు ఇతర రాష్ట్రాలకు వెళ్లి సినిమా చూడాలని ప్లాన్ చేసుకుంటున్నారు. ప్రముఖ దర్శకుడు లోకేష్ కనగరాజ్ ఈ సినిమాను తెరకెక్కించడంతో అభిమానుల మధ్య భారీ అంచనాలు నెలకొన్నాయి. సూపర్ స్టార్ రజనీకాంత్‌కు అభిమానులు అన్ని వర్గాల నుంచి ఉన్నారు. చాలా మంది బాలీవుడ్ స్టార్లు కూడా రజనీకాంత్‌కు అభిమానులే. ప్రముఖ క్రికెటర్ సంజు శాంసన్ కూడా రజనీకాంత్‌కు వీరాభిమాని కావడం గమనార్హం. కేరళలో పుట్టి పెరిగిన సంజు శాంసన్ ఎల్లప్పుడూ రజనీ సినిమాలు, పాటలు చూడటానికి ఇష్టపడతాడు. రజనీకాంత్ డైలాగ్‌లను ఒక్కటి కూడా వదలకుండా కంఠస్థం చెప్పే అలవాటు కూడా సంజు శాంసన్‌కు ఉంది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో సంజు శాంసన్ తన అభిమానం గురించి ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నాడు. క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ నిర్వహించిన ఓ ఇంటర్వ్యూలో రజనీకాంత్‌పై తన అభిమానం గురించి సంజు శాంసన్ మాట్లాడాడు. ఒకసారి ఐర్లాండ్‌లో క్రికెట్ మ్యాచ్ ఆడుతున్నప్పుడు, మరుసటి రోజు తనకు ఒక ముఖ్యమైన మ్యాచ్ ఉన్నప్పటికీ, రజనీకాంత్ సినిమా విడుదలైనందున ఒంటరిగా సినిమా చూడటానికి వెళ్లినట్లు సంజు శాంసన్ తెలిపాడు. డబ్లిన్‌లో థియేటర్ ఎక్కడుందో వెతికి, టికెట్ కొనుక్కుని సినిమా చూసి వచ్చినట్లు చెప్పాడు. "నాకు రజనీ అంటే ఎంత ఇష్టమో దీనిని బట్టి అర్థం చేసుకోండి" అని సంజు శాంసన్ అన్నాడు. "నేను పెద్ద రజనీ అభిమానిని. ఆయన సినిమా విడుదలైన మొదటి రోజే చూసేస్తాను. ఒకసారి మేము ఐర్లాండ్లో క్రికెట్ ఆడటానికి వెళ్లాం. మరుసటి రోజు నాకు క్రికెట్ మ్యాచ్ ఉంది. కానీ ఆ రోజు రజనీ సినిమా విడుదలైంది. నేను సినిమా చూడాలనే ఉద్దేశంతో హోటల్ నుండి బయలుదేరి ఒంటరిగా వెళ్ళిపోయాను. డబ్లిన్లో థియేటర్ ఎక్కడ ఉందో వెతికి, అక్కడ రజనీ సినిమా ఆడుతుందో లేదో తెలుసుకుని, టికెట్ తీసుకుని సినిమా చూసి వచ్చాను. అప్పుడు మీరు అర్థం చేసుకోండి, నాకు రజనీ అంటే ఎంత ఇష్టమో" అని సంజు శాంసన్ చెప్పాడు. కూలి సినిమాపై అభిమానుల మధ్య అంచనాలు పెరిగిన సమయంలో సంజు శాంసన్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.





# సినిమా వేరు.. వ్యక్తిగతం వేరు: రష్మిక

సామాజిక మాధ్యమాల్లో ఎన్ని విమర్శలు ఎదురైనప్పటికీ దృఢంగా ఉండి.. నా కెరీర్‌పైనే దృష్టి పెడుతున్నానని అందాల తార రష్మిక అంటోంది. 'పుష్ప 2', 'కుబేర' చిత్రాలతో వరుస విజయాలందుకొని జోరుమీదుందీ భామ. ప్రస్తుతం మహిళా ప్రాధాన్య కథలతో బిజీగా గడుపుతున్న ఆమె.. తన భావోద్వేగాలను ప్రజల ముందు ప్రదర్శించడానికి ఇష్టపడనని అంటోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రష్మిక మాట్లాడుతూ.. నేను ఒక నటిని. నా వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితానికి చాలా వ్యత్యాసం ఉంటుంది. నేను ఇంట్లో ఎలా ఉంటానో చూస్తే మీరు ఆశ్చర్యపోతారు. చాలా ఎమోషనల్ పర్సన్‌ని నేను. కానీ నేను నా భావోద్వేగాలను బయటికి చూపించను. ఎందుకంటే అభిమానులు నా దయా గుణాన్ని నా బలహీనత అనుకుంటారు. లేకపోతే నేను కెమెరాల కోసమే ఇదంతా చేస్తున్నా అనుకుంటారు. మనం ఎంత నిజాయతీగా ఉంటే.. అంత వ్యతిరేకత మనపై వస్తుంది. దీంతో పాటు నా చుట్టూ ఉండే నెగిటివిటీతో ప్రభావితం కాకుండా ఉండటానికి కూడా చాలా కష్టపడుతున్నానని

# ఈడీ ఆఫీసుకు రానా..



బెట్టింగ్ యాప్ ప్రమోషన్ల కేసుకు సంబంధించి ప్రముఖ హీరో దగ్గుబాటి రానా ఈ రోజు ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు హాజరయ్యారు. ఉదయం ఆయన ఈడీ ఆఫీసుకు చేరుకున్నారు. ప్రస్తుతం అధికారులు ఆయనను ప్రశ్నిస్తున్నారు. యాప్ ల ప్రమోషన్లకు సంబంధించి అందుకున్న పారితోషికం, కమీషన్ల వివరాలపై ఆరా తీస్తున్నారు. కాగా, ఈ కేసులో విచారణకు హాజరు కావాలంటూ ఈడీ మొదటిసారి నోటీసులు పంపగా.. ముందస్తుగా నిర్ణయించిన పనుల వల్ల హాజరుకాలేనని, తనకు కొంత సమయం ఇవ్వాలని రానా అధికారులకు విజ్ఞప్తి చేశారు. దీంతో విచారణ తేదీని ఈ రోజుకు మార్చుతూ ఈడీ అధికారులు రెండోసారి సమన్లు జారీ చేశారు. తాజాగా రానా ఈడీ ఆఫీసుకు వెళ్లి అధికారుల ముందు హాజరయ్యారు. నిషేధిత బెట్టింగ్ యాప్ లకు ప్రచారం చేశారనే కేసులో సెలబ్రిటీలకు నోటీసులు పంపిన ఈడీ.. ఇప్పటికే ప్రకాశ్‌రాజ్, విజయ్ దేవరకొండ లను విచారించింది. ఈ నెల 13న నటి మంచు లక్ష్మి విచారణకు హాజరవుతారని సమాచారం.





# వందకోట్ల క్లబ్‌లో కింగ్‌డమ్

కథానాయకుడు విజయ్ దేవరకొండ నటించిన కింగ్‌డమ్ చిత్రం తాజాగా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. ఈ విషయాన్ని చిత్రబృందం ప్రకటించింది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఈ సినిమాకు నాగవంశీ నిర్మాతగ వ్యవహారించగా.. భాగ్యశ్రీ భోర్సే కథానాయికగా నటించింది. అయితే జూలై 31న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మొదటిరోజు నుంచే బాక్సాఫీస్ వద్ద పరుగులు పెడుతుంది. తాజాగా ఈ చిత్రం రూ.100 కోట్ల క్లబ్‌లో చేరినట్లు– మేకర్స్ ప్రకటించారు. దీంతో గీతా గోవిందం(రూ.130 కోట్లు–) తర్వాత రెండోసారి రూ.100 కోట్ల క్లబ్‌లో చేరిన హీరోగా విజయ్ రికార్డును అందుకున్నాడు.

# సత్యదేవ్ కథానాకుడిగా ఆర్‌బి వర్కింగ్ టైటిల్

కేరాఫ్ కంచరపాలెం' ,'ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య' వంటి చిత్రాలతో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు వెంకటేశ్ మహా. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో తీసిన ఈ చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అయితే ఈ సినిమాల అనంతరం వెంకటేశ్ చాలా రోజుల గ్యాప్ తర్వాత తన కొత్త సినిమాను ప్రకటించాడు. ఆర్‌బీ అనే వర్కింగ్ –టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాలో సత్యదేవ్ కథానాయకుడిగా నటించబోతుండగా.. జీఎంబీ, శ్రీచక్ర ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌లపై మహేశ్ బాబు, అనురాగ్ రెడ్డి నిర్మించబోతున్నట్లు– సమాచారం. ఈ సినిమా –టైటిల్‌తో పాటు– ఫస్ట్ లుక్‌ని మంగళవారం గంటలకు విడుదల చేయబోతున్నట్లు– చిత్రయూనిట్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది.




# మాస్ జాతర టీజర్ విడుదల




కథానాయకుడు రవితేజ నుంచి రానున్న 75వ చిత్రం 'మాస్ జాతర'భాను భోగవరపు దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయిక. ఆగస్టు 27న ఇది విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం తాజాగా టీజర్‌ను విడుదల చేశారు. ఇందులో రవితేజ పోలీస్ పాత్రలో 'నాకంటూ ఓ చరిత్ర ఉంది..' అంటూ మాస్ డైలాగులతో అలరిస్తూ కనిపించారు. ఈ మాస్ మహారాజ్ పంచ్‌లు వేస్తోన్న టీజర్‌ను చూసిన వారు బాగుందని అంటున్నారు.

# బ్రహ్మానందంతో రామ్ చరణ్ దంపతులు



లెజెండ్ కమెడియన్ బ్రహ్మానందంకు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సడన్ సర్‌ఫ్రైజ్ ఇచ్చాడు. ఆదివారం రామ్ చరణ్ తన సతీమణి ఉపాసనతో కలిసి బ్రహ్మానందం ఇంటిని సందర్శించి వారి కుటంబ సభ్యులతో కాసేపు కాలక్షేపం చేశారు. అయితే బ్రహ్మానందం చిన్న కుమారుడు సిద్ధార్థ్‌కు ఇటీవలే బిడ్డ జన్మించడంతో హస్య బ్రహ్మ మరోమారు తాత అయ్యారు. ఈ నేపథ్యంలోనే రామ్ చరణ్ దంపతులు ఆదివారం మధ్యాహ్నం బ్రహ్మానందం ఇంటికి లంచ్‌కి వెళ్లి వారి ప్యామిలీతో సరదాగా గడిపారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో ఇప్పటికే వైరల్ అవుతున్నాయి. బ్రహ్మానందం కుటంబానికి పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

# మంత్రి కందుల దుర్గేష్ ను కలిసిన నిర్మాతలు..



సినిమా ఇండస్ట్రీలో సమస్యలను పరిష్కరించడానికి నిర్మాతలు అందరూ కలిసి నేడు సినిమాటోగ్రఫీ మంత్రి శ్రీ కందుల దుర్గేష్ తో భేటీ అయ్యారు. మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమైన ఈ భేటీలో చిత్ర నిర్మాతలు పాల్గొన్నారు. సినీ పరిశ్రమలో నిర్మాతలు ఎదుర్కొంటున్న పరిస్థితుల గురించి వెల్లడించినట్లు సమాచారం. గత కొద్ది రోజులుగా తెలుగు సినీ పరిశ్రమలో జరుగుతున్న పరిణామాల నేపథ్యంలోనే ఈ భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. ముఖ్యంగా ఈ భేటీలో.. నిర్మాతలు బివిఎస్ఎన్ ప్రసాద్, డీవీవీ దానయ్య, కేఎల్ నారాయణ, ఛాంబర్ ప్రెసిడెంట్ భరత్, నాగవంశీ, ఎర్నేని రవిశంకర్, విశ్వప్రసాద్, బన్నీవాసు, యూవీ క్రియేషన్స్ వంశీ, మైత్రి మూవీస్ చెర్రీ, వివేక్ కూచిభోట్ల సాహు గారపాటి ఈ సమావేశంలో భేటీ అయ్యారు. ఈ మేరకు మంత్రి కందుల దుర్గేష్ తన ఎక్స్ ఖాతా ద్వారా ఒక పోస్ట్ షేర్ చేస్తూ భేటీలో జరిగిన విషయాన్ని పంచుకున్నారు. సినిమాటోగ్రఫీ మినిస్టర్ కందుల దుర్గేష్ ట్విట్టర్ ఖాతా ద్వారా.." రాష్ట్ర సచివాలయంలో సినీ నిర్మాతలతో సమావేశం జరిగింది. సినీరంగ సమస్యలు, సినీ కార్మికుల ఆందోళనలపై నిర్మాతల నుండి వినతి పత్రం స్వీకరించాను. ఇరుపక్షాల అభిప్రాయాలను శ్రద్ధగా విని, ఈ అంశాన్ని గౌరవ ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రికి నివేదించి చర్చిస్తాను. అలాగే ప్రభుత్వం జోక్యం అవసరమైతే రాష్ట్రస్థాయిలో తగిన నిర్ణయం కూడా తీసుకుంటాము అని నిర్మాతలతో తెలిపాము. ఆంధ్రప్రదేశ్లో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం ఎప్పుడూ కట్టుబడి ఉంటుంది. స్టూడియోలు, రీ రికార్డింగ్ థియేటర్లు, డబ్బింగ్ థియేటర్ లు నిర్మించడానికి ముందుకు వచ్చే వారికి కూడా ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందించడానికి మేము సిద్ధంగా ఉన్నాము" అంటూ కందుల దుర్గేష్ నిర్మాతలతో తెలిపినట్టు ఈ విషయాన్ని పంచుకున్నారు. ప్రస్తుతం ఈ భేటీకి సంబంధించిన ఫోటోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. కార్మికుల సమ్మెపై ఆర్జీవీ ఇకపోతే ఇండస్ట్రీకి చెందిన బడా నిర్మాతలు అందరూ కూడా ఈ భేటీలో కనిపించారు. కానీ సినీ ఇండస్ట్రీకి చెందిన ప్రముఖ నిర్మాత ఎస్వీ క్రియేషన్స్ అధినేత దిల్ రాజు ఈ భేటీకి హాజరు కాకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి ఇక ఆయనతోపాటు సురేష్ ప్రొడక్షన్స్ అధినేత నిర్మాత సురేష్ బాబు కూడా ఈ భేటీకి హాజరు కాలేదు. మరి ఈ నిర్మాతలు ఈ భేటీకి హాజరు కాకపోవడానికి అసలు కారణం ఇంకా తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా సినీ ఇండస్ట్రీలో సినీ కార్మికులకు, సినీ నిర్మాతలకు మధ్య వాతావరణం వేడెక్కిన విషయం తెలిసిందే. ముఖ్యంగా సినీ కార్మికులు 30% వేతనం పెంచాలి అని డిమాండ్ చేస్తుండగా.. అటు నిర్మాతలు సినీ పరిశ్రమ ప్రస్తుతమున్న పరిస్థితిల్లో వేతనాలు పెంచడం కుదరదు అని స్పష్టం చేశారు. దీంతో సినీ కార్మికులు బంద్ కు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.